# తానా పత్రిక

TANA
Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org

## Telugu Association of North America

❖ Volume - 31 ❖ Issue - 4 ❖ May 2024



ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# Telugu Association of North America

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID: 36-3060732

# TANA Member Benefits







## Car Rentals

**Enterprise and National Car Rental**
Account # OSMBAQT| Discount upto 10% |Prioirty car rental

**Budget Car Rental:** CDP# V124932 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Avis Car Rental:** CDP# T326011 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Dollar Car Rental:** CDP# 3075644 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

**Thrifty Car Rental:** CDP# 3075647 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

## Hotel and Hospitality

**Hyatt Group:** Corporate Code 225686 | 15% Discount on all participating Hyatt Group Hotels

Enter you're the corporate code under Special Rates-Corporate or Group code.

**IHG Group:** Corporate Code 787101128 | 7% Discount on all participating IHG Hotels

**Choice Group:** Corporate Code 00746710 5% Discount on all participating Choice Hotels Group

## Residential Services

**Sherwin Williams:**
Corporate Account# 7901-4243-4
Upto 60% off

**Mattress Firm:**Corporate Account#13081634
Upto 65% off
Please reach out to Ashok Kolla to place order

## Automobile

**Discount Tires:** Corporate Account 63928
10% Discount on All tires
Price match guaranteed.

**Mavis Tires:** Corporate Account 12956
15% Discount on Tires, Brakes & Other Services | Price match guaranteed.

**Jiffy Lube:** Corporate Account 13081634
15% off oil changes

**Valvoline:** Corporate Account P4083246
15% off oil changes, and car services | Tax Exempt

**Take 5:** Corporate Account 172285
25% off on all services | Extra 5% off before 9 AM and afer 5PM
Additional 5% off Ancillary items

**NAPA Autoparts:** Corporate Account 18776
Upto 30% off car parts and accessories
Tax Exempt

Volume-31 Issue-5
May 2024

*Editor*
**Sai Brahmanandam Gorti**
gorthib@gmail.com

*Associate Editor*
**Naveen Vasireddy** (India)
kathanaveen@gmail.com

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732
26233 Taft RD, Novi, MI 48374

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

*President*
**Niranjan Srungavarapu**
(248) 342-6872; president@tana.org

*Executive Vice President*
**Naren Kodali**
703-371-5029; evp@tana.org

*Immediate Past President*
**Anjaiah Chowdary Lavu**
(770) 235-2709; lachowdary@yahoo.com

*Secretary*
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; vkasukurthi@gmail.com

*Treasurer*
**Bharath Maddineni**
(678) 772-1681; bmaddine@gmail.com

*Joint Secretary*
**Venkat Koganti**
(848) 203-2118; venkatkoganti@yahoo.com

*Joint Treasurer*
**Sunil Pantra**
(248) 469-2349; pantrasunil@gmail.com

*Community Services Coordinator*
**Lokesh Konidala**
(469) 585-9064; K.lokesh@outlook.com

*Cultural Services Coordinator*
**Dr. Uma Aramandla Katiki**
630 776 9394; umakatiki2@gmail.com

*Women Services Coordinator*
**Sohini Ayinala**
678-361-7574; sayinala@gmail.com

*International Coordinator*
**Tagore Mallineni**
314 435 5584; tagore.mallineni@gmail.com

*Sports Coordinator*
**Nagamalleswara Panchumarthy**
6037241437; npanchumarthi@gmail.com

*Councilor-at-large*
**Sateesh Kommana**
214-554-2355; sateesh@gmail.com

*Chairman, Board of Directors*
**Dr. Nagendra Srinivas Kodali**
(404) 290-2076; srinikodali@hotmail.com

*Chairman, Foundation*
**Sasikanth Vallepalli**
(508)329-2217; kant2@outlook.com

*Regional Coordinators*

**Rajesh Yarlagadda**
Appalachian
**Sateesh Chinta**
Capital
**Paramesh Devineni**
DFW
**Venkateswara Rao Singu**
Mid-Atlantic
**Sriharsha Garikapati**
Midwest
**Krishnaprasad Sompally**
New England
**Ramakrishna Vasireddy**
New Jersey
**Deepika Sammeta**
New York
**Neelima Manne**
North
**Sriman N Yarlagadda**
North Central
**Suresh Patibandla**
North West
**Venkat Adusumilli**
Northern California
**Sivalingaprasad Chava**
Ohio Valley
**Sekhar Kolla**
Rocky Mountains
**Imesh Chandra Gutta**
South Central
**Madhukara B. Yarlagadda**
South East
**Sumanth Pusuluri**
South West
**Hemakumar Gotti**
Southern California




ముఖచిత్రం
ఆరిజోనా కానియన్


తానా-లీడ్ ద పాత్ ఆధ్వర్యంలో అనాథ పిల్లలకు ఆహారం
12





తానా-బాటా ఆధ్వర్యంలో పాఠశాల వార్షికోత్సవం
14

తానా ప్రపంచ సాహిత్యవేదిక ఆధ్వర్యంలో సదస్సు
16




యండమూరి వీరేంద్రనాథ్ సీరియల్



వెన్నెల్లో ఆడపిల్ల - 7
24

వంశీ - ఏవో కొన్ని గుర్తుకొస్తున్నాయి



చెట్టు కింద ప్లీడర్ - 1
41


## ఇంకా...


Editorial ... 05
TANA Foundation Donation Form ... 06
TANA President's Message ... 07
TANA Executive Committee ... 08
TANA Board of Directors ... 10
TANA Foundation ... 11
తానా పాఠశాల ... 18
TANA Digital SAT Tutoring ... 19
Cyber Security Interactive Session ... 20
తానా రిఫ్రెష్ వర్క్‌షాప్ ... 21
TANA Seminar on World Travel ... 22
కవిత - ఉత్సవం - కె. శివారెడ్డి ... 23
కథ - గాలికీ కులముంది - సాయిపద్మ ... 32
జ్ఞాపకాలు
ఆనందబాష్పం - వేసవి వర్షం
- ఎ. జగన్నాథ శర్మ ... 50
అల్లూరి అర్ధ శతాబ్దం ... 52
అటు కాన్సెప్ట్ కథలు... ఇటు పురాణగాథలు...
యువ హీరోల సక్సెస్ మంత్రం
- జలపతి & శ్రీ అట్లూరి ... 55



## సంపాదకీయం

తానా సభ్యులకీ, తానాపత్రిక పాఠకులకీ నమస్కారం.

అందరికీ మదర్స్ డే శుభాకాంక్షలు!

ఈ నెలలో భారతదేశంలో ఎన్నికల హడావిడి మొదలయ్యింది.

గాంధి పుట్టిన దేశమా ఇది; నెహ్రూ కోరిన సంఘమా ఇది
సామ్యవాదం రామరాజ్యం సంభవించే కాలమా...?

ప్రతీ అయిదేళ్లకోసారి జరిగే ఈ ఎన్నికల తతంగంలో అందరికీ ఉత్కంఠే. అందరికంటే ఓటరు బలవంతుడు. చిన్న వేలి ముద్రతో మహామహుల జాతకాల్ని తిరగరాయగలడు. కావాలంటే నెత్తిన పెట్టుకుంటాడు; విసుగొస్తే దబుక్కున ప్రభుత్వాలని మార్చేయగలడు.

చిన్న వేలి ముద్ర ఎంతోమంది జాతకాల్ని మార్చేయగలదు.

అనివార్య కారణాల వలన ఈసారి పత్రిక ఆలస్యంగా వచ్చింది. క్రమం తప్పకుండా నెల మొదటి వారంలోనే పత్రిక తీసుకురావడానికి ప్రయత్నిస్తాము.

ఈ సంచికలో ఎప్పటిలాగే కథలూ, వ్యాసాలూ, సినిమా విశేషాలూ వున్నాయి.

మరోసారి అందరికీ మదర్స్ డే శుభాకాంక్షలు!

అభినందనలతో...

అభినందనలతో...
సాయి బ్రహ్మానందం

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

---

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ____________________________________________

Address: ____________________________________________

Email Address:______________________________ Phone:______________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ______________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ____________________________________________

Billing Address: ____________________________________________

CV Code: ________________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

## President's Message



**NIRANJAN SRUNGAVARAPU**
***President***

తానాపత్రిక పాఠకులకీ, అందరికీ మదర్స్ డే శుభాకాంక్షలు!

ప్రతీ ఏటా జరిపే మదర్స్ డే కార్యక్రమాలు ఈసారి వివిధ నగరాల్లో తానా నిర్వహిస్తోంది. తానా సభ్యులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేస్తారని ఆశిస్తున్నాను.

ఇంకా టెక్నాలజీ పరంగా, ***Cyber Security Awareness*** ప్రోగ్రాములు కూడా వివిధ నగరాల్లో నిర్వహిస్తున్నాము.

వీటితో పాటు హైస్కూలు పిల్లలకోసం ***SAT Coachings, Summer Camps*** వంటివి ఈ వేసవిలో నిర్వహించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఇవే కాకుండా తానా ఫౌండేషన్ ద్వారా కంటి చికిత్సా శిబిరాలు నిర్వహిస్తున్నాము.

ఈసారి ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో సుస్థిరమైన ప్రభుత్వం రావాలని అందరి తరపునా ఆకాంక్షిస్తున్నాను. ఈ ఉత్కంఠ ఫలితాలు వెలువడే వరకూ ఉంటుంది.

ఏ ప్రభుత్వం వచ్చినా ప్రజలకి సేవ జేయాలన్న దృక్పథంతో పాలన సాగిస్తే అందరికీ మేలు జరుగుతుంది.

ప్రజల తీర్పు ఎలా వుంటుందో అన్నదే ఈనాటి ఎన్నికల ఉత్కంఠని మరిన్ని రెట్లు పెంచింది.

మరలా వచ్చే నెల కలసుకుందాం!

అభినందనలతో...

మీ
నిరంజన్ శృంగవరపు

# TANA EXECUTIVE COMMITTEE - 2023-2025



**Niranjan Srungavarapu**
*President*



**Naren Kodali**
*Executive Vice President*



**Anjaiah Chowdary Lavu**
*Past President*



**Venkata (Raja) Kasukurthi**
*Secretary*



**Bharath Maddineni**
*Treasurer*



**Venkat Koganti**
*Joint Secretary*



**Sunil Pantra**
*Joint Treasurer*



**Lokesh Konidala**
*Community Service Coordinator*



**Dr. Uma Aramandla Katiki**
*Cultural Service Coordinator*



**Sohini Ayinala**
*Women Services Coordinator*



**Sateesh Kommana**
*Councilor-at-Large*



**Tagore Mallineni**
*International Coordinator*



**Nagamalleswara Panchumarthy**
*Sports Coordinator*



**Dr. Nagendra Srinivas Kodali**
*BOD Chair (Ex Officio)*



**Sasikanth Vallepalli**
*Foundation Chair (Ex Officio)*

# REGIONAL COORDINATORS


**Rajesh Yarlagadda**
*Appalachian*


**Sateesh Chinta**
*Capital*


**Paramesh Devineni**
*DFW*


**Venkateswara Rao Singu**
*Mid-Atlantic*


**Sriharsha Garikapati**
*Midwest*


**Krishna Prasad Sompally**
*New England*


**Ramakrishna Vasireddy**
*New Jersey*


**Deepika Sammeta**
*New York*


**Neelima Manne**
*North*


**Sriman N Yarlagadda**
*North Central*


**Suresh Patibandla**
*North West*


**Venkat Adusumalli**
*Northern California*


**Sivalinga Prasad Chava**
*Ohio Valley*


**Sekhar Kolla**
*Rocky Mountains*


**Madhukara B Yarlagadda**
*South East*


**Emesh Gutta**
*South Central*


**Sumanth Pusuluri**
*South West*


**Hemakumar Gotti**
*Southern California*

# TANA BOARD OF DIRECTORS - 2023-2025



**Dr. Nagendra Srinivas Kodali**
*Chairman*



**Lakshmi Devineni**
*Secretary*



**Janardhan Nimmalapudi**
*Treasurer*



**Srinivas Lavu**
*Director*



**Ravi Potluri**
*Director*



**Malli Vemana**
*Director*



**Hema C Kanuru**
*Director*



**Niranjan Srungavarapu**
*Ex Officio Member*
*President, EC*



**Naren Kodali**
*Ex Officio Member*
*Executive Vice President, EC*



**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*Past President*



**Venkata (Raja) Kasukurthi**
*Ex-Officio Member*
*Secretary, EC*



**Bharath Maddineni**
*Ex-Officio Member*
*Treasurer, EC*



**Sasikanth Vallepalli**
*Ex Officio Member*
*Chairman, TANA Foundation*



**Vidyadhar Garapati**
*Ex Officio Member*
*Secretary, TANA Foundation*



**Vinay Maddineni**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*

# TANA FOUNDATION 2023-2025



**Sasikanth Vallepalli**
*Chairman*



**Vidyadhar Garapati**
*Secretary*



**Vinay Maddineni**
*Treasurer*



**Kiran Gogineni**
*Joint Treasurer*



**Ramakrishna Chowdary Allu**
*Trustee*



**Bhakta Balla**
*Trustee*



**Srinivasa Kukatla**
*Trustee*



**Raja Surapaneni**
*Trustee*



**Srinivas Yenduri**
*Trustee*



**Srinivas Oruganti**
*Trustee*



**Purushotham C Gude**
*Trustee*



**Srikanth Polavarapu**
*Trustee*



**Suresh Puttagunta**
*Trustee*



**Sridhar Gottipati**
*Trustee*



**Niranjan Srungavarapu**
*Ex-Officio Member*
*President*

# తానా-లీడ్ ద పాత్ ఆధ్వర్యంలో అనాథ పిల్లలకు ఆహారం

వివిధ కరవు బాధిత దేశాల్లోని పిల్లల ఆకలి తీర్చే 'ఫీడ్ మై స్టార్వింగ్ చిల్డ్రన్' సేవాసంస్థ ద్వారా తానా, లలీషడ్ ద పాత్ ఫౌండేషన్‌తో కలిసి నిర్వహించిన ఆహార పాకింగ్ కార్యక్రమంలో తానా కల్చరల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఉమా, ఆర్.కటికి పాల్గొన్నారు. మహిళలు, వలంటీర్లతో కలిసి ఈ ఫుడ్ ప్యాక్ చేసే సేవలో ఆమె పాల్గొన్నారు. దాదాపు 21,168 మీల్స్ ప్యాక్ చేసి వివిధ దేశాలకు (Ghana, Nicaragua, Philippines, Burkina, Angola, Faso etc.) పంపే కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో డా. ఉమా, ఆర్.కటికితో పాటు లక్ష్మీ బెల్లంకొండ, గౌరీ అద్దంకి, ప్రణతి త్రిపుర, రాధిక గరిమెళ్ల, స్వాతి బండి, సుహాసిని, అనీష్ బెల్లంకొండ, శ్రీదేవి దొంతి తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం ఉమ మాట్లాడుతూ, ప్రపంచంలోని అనాథ పిల్లల కోసం ఆహారం సేకరించే కార్యక్రమం FMSC (ఫీడ్ మై స్టార్వింగ్ చిల్డ్రన్) విజయవంతమైందన్నారు. అనాథ పిల్లలకు ఫుడ్ ప్యాక్ చేసేందుకు 115 మంది వలంటీర్లు హాజరై అబ్బురపరిచారన్నారు. ఇది మరిచి పోలేని అనుభూతి అని పేర్కొన్నారు. చిన్నపిల్లలు సైతం ఈ కార్యక్రమంలో పాల్గొనడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వలంటీర్లందరికీ కృతజ్ఞతలు తెలిపారు.









Feed My
LEAD THE PATH FOUNDATION
ఉత్తర అమెరికా తెలుగు సంఘము


PHILIPPINES


GHANA

# తానా–బాటా ఆధ్వర్యంలో ఘనంగా 'పాఠశాల' 11వ వార్షికోత్సవం!



తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా), బే ఏరియా తెలుగు అసోసియేషన్ (బాటా) ఆధ్వర్యంలో నిర్వహించిన పాఠశాల 11వ వార్షికోత్సవ సంబరాలు (వసంతోత్సవం) ఘనంగా ముగిశాయి. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు, శ్రేయోభిలాషులు కలిసి మొత్తం 500 మంది ఎన్నారైలు పాల్గొన్న ఈ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. తెలుగుదనం ఉట్టిపడేలా ఆహ్లాదకర వాతావరణంలో జరిగిన ఈ సంబరాలు ఆకట్టుకున్నాయి. 6 గంటలపాటు జరిగిన ఈ వార్షికోత్సవ సంబరాలలో భాగంగా పాటలు, పద్యాలు, స్కిట్లు, వక్తల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. ఆడిటోరియాన్ని రంగురంగుల బ్యానర్లు, పూలు, ఇతర కళాకృతులతో అందంగా అలంకరించడంతో అక్కడ పండుగ వాతావరణం కనిపించింది.

ఈ కార్యక్రమానికి వచ్చిన అతిథులు, కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులు అందరూ అచ్చతెలుగుదనం ఉట్టి పడేలా సంప్రదాయ దుస్తులు ధరించి తళుక్కు మన్నారు. విజయ ఆసూరి (సలహాదారు), వెంకట్ కోగంటి (తానా జాయింట్ సెక్రటరీ), వెంకట్ అడుసుమిల్లి (తానా ఆర్ ఆర్, నార్త్ కాలిఫోర్నియా), ప్రసాద్ మంగిన (సలహాదారు), డాక్టర్ రమేష్ కొండా, వీరు ఉప్పల, డా. గీతామాధవి, సుబ్బారావు చెన్నూరి పాఠాశాల వార్షిక దినోత్సవానికి హాజరైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.







ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన తానా, బాటా ఎగ్జిక్యూటివ్ టీమ్‌లకు బృందం కృతజ్ఞతలు తెలిపి, ఉపాధ్యాయులు, కోఆర్డినేటర్ల ప్రయత్నాలను ప్రశంసించారు. ప్రతి ఏటా బే ఏరియాలో పాఠశాలకు ఆదరణ పెరుగుతోందని, బే ఏరియాలో 400 మందికి పైగా విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. ఎన్నారైల పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పాఠ్యాంశాల ద్వారా భవిష్యత్ తరాలకు తెలుగుభాష, సంస్కృతిని నేర్పడమే పాఠశాల కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని వారు చెప్పారు.

‘సొగసరి అత్త గడసరి కోడలు’ స్కిట్, ‘ఎందరో మహానుభావులు’ (నాటిక), ‘అంబ పలుకు... జగదాంబ పలుకు’ (అవధానం), ‘మంత్రి ఎంపిక’, ‘మోహిని భస్మాసుర’, శ్లోకాలు, పద్యాలు, గేయాలను విద్యార్థులు ప్రదర్శించి ఆహూతులను అలరించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ప్రశ్నలు, సందేహాలను పాఠశాల కోఆర్డినేటర్లు నివృత్తి చేశారు. పాఠశాల రిజిస్ట్రేషన్ బూత్, ఈ లెర్నింగ్ మీద స్పెషల్ డెమో కూడా ఏర్పాటుచేశారు. చాలామంది విద్యార్థులు పాఠశాలలో చేరేందుకు ఆసక్తి చూపారు.

### తానా ప్రపంచసాహిత్యవేదిక నిర్వహణలో

# తెలుగు సాహిత్యంలో సామెతలు, జాతీయాలు, నుడికారాలు, పొడుపు కథలు సదస్సు




తానా సాహిత్యవిభాగం ‘తానా ప్రపంచ సాహిత్య వేదిక’ ఆధ్వర్యంలో ప్రతి నెలా ఆఖరి ఆదివారం నిర్వహిస్తున్న అంతర్జాతీయ అంతర్జాల దృశ్య సమావేశంలో భాగంగా 28 ఏప్రిల్, ఆదివారం నిర్వహించిన 67వ సమావేశంలో ‘తెలుగు సాహిత్యంలో సామెతలు, జాతీయాలు, నుడికారాలు, పొడుపుకథలు” అనే కార్యక్రమం ఆసాంతం ఆసక్తి దాయకంగా, వినోదాత్మకంగా జరిగింది.

తానా అధ్యక్షులు నిరంజన్ శృంగవరపు సభను ప్రారంభిస్తూ సామెతలు మన తెలుగుభాషకు సింగారం అని, వీటిని పరిరక్షించవలసిన బాధ్యత మన







అందరిదీ అంటూ పాల్గొంటున్న అతిథులకు స్వాగతం పలికారు.

తానా ప్రపంచ సాహిత్యవేదిక సమన్వయకర్త చిగురుమళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ సామెతలు, పొడుపుకథలలో పరిశోధనలు చేసిన, చేస్తున్న సాహితీ వేత్తలు పాల్గొంటున్న ఈ కార్యక్రమం చాలా ప్రత్యేకం అన్నారు.

తానా ప్రపంచ సాహిత్యవేదిక నిర్వాహకులు డా. ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ, “భాషా సౌందర్యం, అనుభవసారం, నీతి, సూచన, హాస్యం కలగలుపులతో సామెతలు, జాతీయాలు, నుడికారాలు, పొడుపుకథలు








ఆయా కాలమాన ప్రజల సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ ఉంటాయని, వీటిని కోల్పోకుండా భావి తరాలకు అందించడంలో ప్రభుత్వాలు, విద్యాలయాలు, సంస్థలు చేయవలసిన కృషి ఎంతైనా ఉంది," అన్నారు.

పొడుపు కథలలో పరిశోధన చేసి, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పిహెచ్.డి పట్టా అందుకుని, అదే విశ్వవిద్యాలయంలో తెలుగు శాఖాధ్యక్షులుగా పనిచేసిన ఆచార్య డా. కసిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, తెలుగు సాహిత్యంలో పొడుపు కథలకు ప్రత్యేక స్థానం ఉందని, విజ్ఞానం, వినోదం, ఆసక్తి కల్గించే పొడుపు కథలకు సృష్టికర్తలు ప్రజలేనని, చమత్కారం, నిగూఢభావం కల్గిన పొడుపు కథలు పల్లె పట్టుల్లో, మరీ ముఖ్యంగా జానపద గేయాలలో కూడా ఎక్కువగా ఉంటాయని అనేక ఉదాహరణలతో శ్రావ్యంగా గానం చేసి వినిపించారు.

ప్రత్యేక అతిథిగా హాజరైన డా. ఊరిమిండి నరసింహారెడ్డి చమత్కార గర్భిత పొడుపు కథలు, ప్రహేళికలు, పలుకుబడులు, పదబంధాలు మొదలైన సాహితీ ప్రక్రియలన్నీ మన తెలుగు సిరిసంపదలని, వాటి గొప్పదనాన్ని ఒక విహంగవీక్షణంగా ప్రతిభావంతంగా స్పృశించారు.

విశిష్ట అతిథులుగా పాల్గొన్న పూర్వ తెలుగు అధ్యాపకురాలు, ప్రముఖ రచయిత్రి, ఆచార్య డా. సిహెచ్. సుశీలమ్మ (గుంటూరు) కోస్తాంధ్ర ప్రాంత సామెతల పైన, నటుడు, ప్రయోక్త, రచయిత, తెలుగు ఉపాధ్యాయుడు జి.ఎస్. చలం (విజయనగరం) ఉత్తరాంధ్ర ప్రాంత సామెతల పైన, మైసూరులోని తెలుగు అధ్యయన మరియు పరిశోధనా విభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న ఆచార్య డా. బి. నాగశేషు (సత్యసాయి జిల్లా) రాయలసీమ ప్రాంత సామెతల పైన, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో "తెలుగు, కన్నడ ప్రాంత వ్యవసాయ సామెతలు - తులనాత్మక పరిశీలన' అనే అంశంపై పిహెచ్.డి చేస్తున్న బుగడూరు మదనమోహన్ రెడ్డి (హిందూపురం) వ్యవసాయరంగ సామెతలపై ఎన్నో ఉదాహరణలతో చేసిన అసక్తికర ప్రసంగాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ❀

అందరికీ నమస్కారం!! తానా పాఠశాల ద్వారా తెలుగు నేర్చుకుంటూ, తెలుగు వెలుగులు విరజిమ్ముతున్న విద్యార్థులందరికీ మా అభినందనలు, ఆశీస్సులు. మన భాషను భావితరాలకు అందజేయాలన్న తపనతో తమ చిన్నారులను పాఠశాలలో చేర్పించిన తల్లిదండ్రులందరికీ మా కృతజ్ఞతాభివందనాలు. మీ అందరి సహాయ సహకారాలతో దిగ్విజయంగా గడిచిన 2023-24 విద్యా సంవత్సరానికి వీడ్కోలు పలుకుతున్నాము.

https://paatasala.tana.org/registration

ద్వారా వచ్చే సంవత్సరానికి మీ పిల్లల పేర్లు నమోదు చేసుకోండి. వేసవి సెలవుల్లో పిల్లలు ఇంట్లో తెలుగు మాట్లాడేలా ప్రోత్సహించండి. వేసవి విరామం తర్వాత, 2024-25 తెలుగు తరగతులకు తిరిగి స్వాగతం పలుకుదాం.



# TANA Digital SAT Tutoring

Attend SAT tutoring boot camp presented by Telugu Association of North America (TANA) in association with Test Prep Pundits and improve your score.

***Highlights***

Review foundational concepts and test-taking strategies, with a peer tutor who excelled on the SAT.

18 hours of teaching with Practice and review full-length SAT practice tests.

Start Date: June 9th 2024

End Date:  June 30th 2024

***Registration Link***

[https://events.tana.org/public/event/tana-sat-tutoring-summer-2024](https://events.tana.org/public/event/tana-sat-tutoring-summer-2024)



# Cyber Security Interactive session

On popular demand and to fufill requests for followup Interactive session on Cyber Security & Cloud Security.

Here is followup Interactive session - How to break into Cyber/Cloud Security - Interactive career guidance.

Speaker bio : Mr. Prasad Nalluri is cloud security threat detection monitoring and response professional.He is Vice President for for world biggest asset company BlackRock.

Saturday May 25th, 2024
1 PM EST/10AM PST

Join Zoom Meeting:

**https://us06web.zoom.us/j/87402353704?pwd=OyiwON7oIA80igA8qnT0I5emitA3R3.1**

Meeting ID: 874 0235 3704
Passcode: 927522

Don't miss this chance to learn from the best! Seats are limited so please do RSVP ASAP- http://evite.me/hEg7rYSxH4.

We look forward to seeing you online on May 25th.



# రిఫ్రెష్ వర్క్‌షాప్

అమెరికాకు వచ్చే ఫ్రెష్ స్టూడెంట్స్ కోసం ప్రత్యేకంగా రూపొందించిన నిరంతర కార్యక్రమం ఇది. అమెరికాకు ఉన్నత విద్యకోసం వచ్చే విద్యార్థుల జీవితంలో అనేక విషాదాలు చోటుచేసుకుంటున్నాయి, దీనిని నివారించడానికి విద్యార్థులు అమెరికాలోని నియమాలు పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. రిఫ్రెష్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు కలిసే ప్రదేశాలలో వర్క్ షాపులను నిర్వహించి తగు జాగ్రత్తలు సూచించడము, పెప్పర్ స్ప్రే ఎలా ఉపయోగించాలి, ఫోన్ పోయినట్లయితే ఏమి చేయాలి, అధికారులతో ఎలా మాట్లాడాలి, విద్యార్థులకు ఎలాంటి హద్దులు ఉంటాయి మొదలైన అంశాలను వివరించాలి. న్యూ ఇంగ్లాండ్ తానా ప్రాంతీయ ప్రతినిధి కృష్ణప్రసాద్ సొంపల్లి ఈ రకమైన వర్క్‌షాప్‌లను నిర్వహిస్తున్నారు. ఎడ్యుకేషన్ సిటీ బోస్టన్ లో రిఫ్రెష్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు .రిఫ్రెష్ ప్రోగ్రామ్‌లో భాగంగా వివిధ ప్రాంతాల నుండి వస్తున్న ఫోన్ కాల్స్ లో కూడా వర్క్ షాప్ చేస్తున్నారు.



# TANA Seminar on World Travel Smart Travel

**A speaker from Australia**

With degree in Masters in Communication and Public relations was always passionate about Travel and has successfully established Smart Travels in 1995. With over 25 years of experience in Travel Trade with wealth of Global tourism knowledge has trained and formed core team of Smart Travels.

Date: Sunday May 26th, 2024

Time: 9 PM EST / 6PM PST

Join Zoom Meeting

https://us06web.zoom.us/j/82982681201?pwd=TkSK2alLXaCuABR6aYxxlriGYIjuqN.1

Meeting ID: 829 8268 1201
Passcode: 354360

Don't miss this chance to learn from the best! We look forward to seeing you online on April 28th.



కవిత

# ఉత్సవం

## కె. శివారెడ్డి



ఎంత ఎక్కువ కాలం బతకటానికి వీలుంటే
అంత ఎక్కువ కాలం బతకాలి
ఇంత అందమైన ప్రపంచంలో
మళ్లా కాలుబెడతామో లేదో
సరిగ్గా లేనివాటినన్నింటినీ సరిదిద్దాలి
మనుషులు బాగుచేయాలి
సుందరమూర్తులను చేయాలి
ఈ బతుకు ఇచ్చిన మహత్తర అవకాశాన్ని
సద్వినియోగం చేయాలి
ప్రతి చెట్టుకూ వొక పూవై పూయాలి
రాత్రీపగలూ పాటలు రాయాలి
పాడాలి
గొంతెత్తి ఉచ్ఛస్వరంలో
అందమైన మనిషిని గూర్చి
పాటలు రాసి పాడాలి
భూమి నుంచి విశ్వంలోకి
విశ్వం నుంచి భూమిలోకి ప్రయాణించాలి
ఈ సువిశాల రోదసిలో
అద్భుతంగా ఈత వేయాలి
ఈ బతుకు మీద నాకు ఎనలేని మక్కువ ప్రేమ
ఈ మనిషి అంతర్యం నిండా ప్రేమే
మనిషి మొత్తం వొక ప్రేమముద్ద కావాలి

విశ్వమోహన సుందరరూపమైన మనిషి
మనిషిగానే ఇక్కడ దొరుకుతాడు
ఈ భూమ్మీద సమస్త విశ్వాన్ని అందుకుని
గుండెల్లో పెట్టుకునే మనిషి ఇక్కడే
చిన్న పురుగు నుంచి సూపర్ మ్యాన్ దాకా
కళ్లు చెదరగొట్టే అందం
అదట్టా రైల్లా వెయ్యి కాళ్లతో
కదులుతుంటే చూడాలి

ఎంత బాగుంటుంది జీవితం
మళ్లీ వస్తానో రానో ఈ భూమ్మీదకి
వున్నన్నాళ్లు ఈ భూమిని
గోళికాయలా ఆడుకోవాలి
మనం అందంగా వుండటానికి
ఆనందంగా ఎదగటానికి ఈ భూమే
దీన్ని భుజమ్మీద పెట్టుకుని ఊరేగుతాను!
దీన్ని భుజమ్మీద పెట్టుకుని ఊరేగుతాను!!

సీరియల్-7



# వెన్నెల్లో ఆడపిల్ల

## యండమూరి వీరేంద్రనాథ్

**గ్రాండ్ మాస్టర్ విజయం వెనుక ఉన్న అసలు రహస్యం...**

**క్షుద్రశక్తుల సాయంతో గెలుస్తున్న గ్రాండ్ మాస్టర్...**

మరుసటి రోజు స్పోర్ట్స్ కాలమ్స్ నిండా ఇలా రకరకాల హెడ్డింగ్స్‌తో వార్తలే. ప్రఖ్యాత ఆటగాడు బాబ్ ఫిషర్ పట్ల ఆరోజుల్లో జనంలో ఎంత సంచలనం రేగిందో రేవంత్ పట్ల అలాగే ప్రారంభం అయింది.



**జరిగిన కథ**

రేవంత్ రాసిన ‘చదరంగం ఆడటం ఎలా?’ అనే పుస్తకం పేరా సైకాలజీ చదివానని చెప్పుకునే సీతారాం తనకు అంకితం ఇమ్మని అడుగుతాడు. జేమ్స్ టెలిఫోన్ ఎక్చేంజీకి కరెంట్ ఆఫీస్ నెంబర్ కోసం ఫోన్ చేస్తాడు. సులోచన గొంతు గుర్తుపట్టి ఆమెను కలుసుకోవడానికి టెలిఫోన్ ఎక్చేంజీకి వెళతాడు. వెన్నెల్లో ఆడపిల్ల రేవంత్‌కు ఉత్తరం రాస్తుంది. ఆ ఉత్తరంలోని వ్రాతనుబట్టి గ్రాఫాలజీ ద్వారా ఆమెను అంచనా వేయాలనుకొంటాడు రేవంత్. చదరంగం పోటీలో పాల్గొనడానికి వచ్చిన రేవంత్‌కి ప్రభాకర్ నిమ్మకాయ ఇస్తాడు. ప్రభాకర్‌తో తలపడిన రేవంత్ గెలుపుకు అడుగు దూరంలో ఉండగా అతను హిప్నటైజ్ చేస్తున్నాడని ఆరోపిస్తాడు ప్రభాకర్. రేవంత్ జేబులో సీతారాం ఇచ్చిన నిమ్మకాయ దొరుకుతుంది.

మద్రాసు నుండి వచ్చే తమిళ పత్రిక ఇంకా ముందుకెళ్లి, అప్పుడెప్పుడో పోలన్స్కీ ఇంటర్వ్యూ తాలుకు, ‘ఆ క్షణం నాకేమీ తోచలేదు,’ అన్న హెడ్డింగ్‌ని పట్టుకుంది. పోలన్స్కీ కూడా రేవంత్‌తో ఆడేటప్పుడు తనకేమీ తోచలేదన్నాడు. అంటే... పోలన్స్కీ మీద సాధించిన విజయంలో కూడా రేవంత్ ఇదే ట్రిక్ ఉపయోగించాడన్నమాట. పోలన్స్కీయే ఇలా అన్నాడంటే ఇక ఎదురేముంది?

తనే సందర్భంలో అలా అన్నాడో వివరించటానికి. పోలన్స్కీ లేడు, అంతక్రితం రోజే వెళ్లిపోయాడు. అయినా పరిస్థితి ఎలా ఉందంటే పోలన్స్కీయే స్వయంగా వచ్చి, ‘కేవలం మాటవరసకి అన్నాను,’ అన్నా కూడా జనం వినిపించుకొనేటట్టు లేరు. రేవంత్ కళ్లలో నిజంగా హిప్నాటిక్ పవర్ ఉన్నదా అన్న చర్చలో జనం తలమునకలై ఉన్నారు.

మరుసటిరోజు ప్రాంతీయ క్రీడామండలి సర్వసభ్య సమావేశం జరపటానికి నిర్ణయమైంది.

“మనదేశంలో ఇంతవరకూ గ్రాండ్ మాస్టర్స్ లేరు. మొదటివాడివి నువ్వే. బహుశా అందుకేనేమో ఇంత అలజడి,” అన్నాడు జేమ్స్. రేవంత్ మాట్లాడలేదు. అతడి గడ్డం పెరిగింది. నిరాసక్తత, వైరాగ్యం అన్నీ మిళితమైన అదోరకమైన ట్రాన్స్‌లో ముప్పయి ఆరు గంటల్నుంచీ నిశ్శబ్దంగా ఉన్నాడు.

జేమ్స్ తిరిగి ఏదో అనబోతూ ఉంటే గుమ్మం దగ్గిర అలికిడి వినిపించింది. సీతారాం లోపలికి వస్తూనే రేవంత్ చేతులు పట్టుకుని, “నన్ను క్షమించండి. నిండు మనసుతో మీకు ఇచ్చిన దేవీప్రసాదం ఇంత అనర్థానికి దారితీస్తుందని కలలో కూడా అనుకోలేదు,” అన్నాడు.

రేవంత్ మాట్లాడలేదు. సీతారాం అయిదు నిముషాల సేపు ఏదేదో మాట్లాడాడు. ఈ విషయంలో తప్పంతా తనదేననీ, తనే ఆ నిమ్మకాయని రేవంత్‌కి ఇచ్చాననీ ప్రపంచానికి చెపుతానని హామీ ఇచ్చాడు. గుడ్డిలో మెల్ల అనుకున్నాడు రేవంత్.

కానీ అంతలో నసుగుతున్నట్టు, “మీ పుస్తకం నాకు... అదే... అంకితం,” అని ఆగేడు సీతారాం.

అతడి బిజినెస్ ప్రపోజిషన్ శ్రోతలిద్దరికీ అర్థ మైంది. నువ్వు నాకీ సాయం చెయ్యి. నేను నీకా సాయం చేస్తాను. రేవంత్ అతికష్టం మీద కోపాన్ని ఆపుకొని, “గెటౌట్,” అన్నాడు. సీతారాం అతడి వైపు వెకిలిగా చూసి బైటికి నడిచాడు.

జేమ్స్ కూడా అతడితో పాటూ గదిలోంచి బైటకొచ్చాడు. ”సీతారాం! నువ్వేమీ అనుకోకు. రేవంత్ మనసేమీ బావోలేదు. అతని తరపున నేను మాట్లాడతాను.”

సీతారాం మొహం విప్పారింది. “పరిస్థితిని మీరు గ్రహించగలిగారు సార్!” అన్నాడు.

“అవతలి ఆటగాడిని ఓడించటం కోసం గుండు సూదిని గుచ్చమని రేవంత్ నన్ను అడిగాడు,’ అని పేపర్ వాళ్లకి ఒక్కమాట చెప్తే, ఇక రేవంత్ బ్రతుకుతాడా? ’ఆ నిమ్మకాయ సంగతి రేవంత్‌కి ఏమీ తెలీదు. అతడికి మేలు జరగాలని నేనే ఇచ్చాను,’ అని చెప్పావనుకో. పోయిన ప్రిస్టేజీ అంతా తిరిగి వస్తుంది కదా. ఇంత చిన్న విషయం అర్థం చేసుకోడేం?”

“నేను చెబుతున్నది కూడా అదే సార్. నా మంచితనం అర్థం చేసుకోవడం లేదు. అప్పుడే పేపర్ వాళ్లు నన్ను అప్రోచ్ అవుతున్నారు కూడా.“

“అంత సాయం చేసిన నీకు పుస్తకం అంకితం ఇవ్వటంలో తప్పేమి ఉంది? నేను నచ్చ చెపుతా.”

“అదీ, అలా చెప్పండి.”

“మరి ప్రభాకర్ ఊరుకోడేమో. నువ్వు తన మనిషివి అనుకుంటున్నాడుగా.”

"వాడేం చేస్తాడు సార్ మనల్ని?"

"అదేమిటయ్యా. జేబులో నిమ్మకాయ ఉన్నట్టు తెలుసుకున్నాడూ అంటే సామాన్యుడై ఉండడు."

"అబ్బే, అదేంలేదు. నేనే చెప్పాను అతడికి."

"అయితే రేవంత్ జేబులో నిమ్మ గురించి నువ్వే చెప్పావు."

"అవును, నేనే చెప్పాను."

మాట పూర్తి కాకముందే అతడి శరీరం గాలిలోకి లేచింది. క్రింద పడకముందే మళ్లీ లేచింది. ధ్వని కన్నా కాంతి వేగంగా ప్రయాణం చేస్తుందనీ, నొప్పి దానికన్నా స్లో అనీ, ఎవరన్నా థియరీ చెప్తే సీతారాం నమ్మేవాడు కాదు. ఇప్పుడు అర్థమైంది. మెరుపు మొదట కనపడింది. తరువాత ధ్వని. ఆపై మెదడుకు బాధ అందుతోంది.

అయిదు నిముషాలు గడిచేసరికి సీతారాం బొగ్గు గని కార్మికుడిలా తయారయ్యాడు. కాలర్ పట్టుకుని లేపుతూ జేమ్స్ అన్నాడు. "...నేను రేవంత్‌లా లేత మనసున్న మనిషిని కాను. గుర్తుంచుకో."

*

ఆఫీసులో పని చేసుకుంటూ ఉండగా రేవంత్‌కి మానేజింగ్ డైరక్టర్ నుండి పిలుపు వచ్చింది. పెన్ను మూత పెట్టి అతడు ఆయన ఛాంబర్‌కి వెళ్లాడు. రెండు నిముషాలు ఆయన మాట్లాడలేదు. తరువాత చెప్పాడు. "రేవంత్! బాటాలాంటి పెద్ద కంపెనీలూ, బాంకులూ క్రికెటర్లకి ప్రోత్సాహం ఇస్తున్నాయి. ఎయిర్‌ఫోర్స్, రైల్వేస్ లాంటివి హాకీ ప్లేయర్స్‌ని తమ సంస్థల్లో చేర్చుకుంటున్నాయి. కానీ నాకు తెలిసినంత వరకూ చదరంగం ఆటగాళ్లకి ఎవరూ ప్రోత్సాహం ఇవ్వటం లేదు," పేపర్ వెయిట్ వేళ్ల మధ్య తిప్పుతూ ఆగాడు. "...నిజం చెప్పాలంటే ఇందులో మా స్వార్థమూ ఉంది. కాదనను. పెమన్సులా గురించి పేపర్లో ఒక్క అడ్వర్టయిజ్‌మెంట్ ఇవ్వాలంటే దాదాపు యాభై వేలు ఖర్చవుతుంది. అలాటిది నువ్వు ఒక ఛాంపియన్ షిప్ గెలిస్తే, ఫలానా రేవంత్ పెమన్సులాలో పని చేస్తున్నాడని ప్రతి పత్రికా వ్రాస్తుంది. ఇంకోలా చెప్పాలంటే, నీ ఒక్కొక్క విజయమూ దాదాపు యాభై వేల విలువచేసే వ్యాపార ప్రకటనని ఉచితంగా ఇస్తుందన్నమాట. పెద్ద పెద్ద సంస్థలు క్రికెటర్లని చేర్చుకునేది అందుకే..."

రేవంత్ మాట్లాడలేదు. ఆయన నెమ్మదిగా విషయంలోకి వచ్చాడు. "కేన్వాసింగ్ ఎంత బాగా పని చేస్తుందో, ఆన్టీ కేన్వాసింగ్, అంటే వ్యతిరేక ప్రచారం అంత అపాయకరంగా పనిచేస్తుంది. చిన్నవాడివి. నీకు తెలియకపోవచ్చు. అర్థం చేసుకోగలవనుకుంటాను. నౌ యు కెన్ గో."

తూచి తక్కువ మాట్లాడాడు కానీ తరచి చూస్తే అందులో ఎన్నో అర్థాలున్నాయి.

సత్తువంతా కాళ్లలోకి తీసుకొని గదిలోకి వచ్చి కూలబడ్డాడు. ఉప్పెన కూడా ఒకవైపు నుంచే వస్తుంది. ఇన్ని వైపుల నుంచి రాదు. ఈ ప్రపంచం మీదే ఏదో తెలియని కసి.

ఫోన్ ఎత్తి అకౌంట్సు డిపార్టుమెంట్‌కి ఫోన్ చేసాడు. "నా గ్రాట్యుయిటీ మొత్తం ఎంతొస్తుందో చెపుతారా," అని అడిగాడు. రెండు నిముషాల తరువాత వాళ్లు చెప్పారు. కాగితం తీసుకొని రాజీనామా పత్రం వ్రాసాడు. నాలుగైదు వాక్యాల కన్నా ఎక్కువ వ్రాయలేదు. ఇంతకాలం బాగా చూసుకున్నందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ పత్రం ముగించాడు. పుచ్చుకుని లేవతోతూంటే ఫోన్ మ్రోగింది.

"మీరా," అన్నాడు రిసీవర్ అందుకొని.

"ఐయామ్ సారీ..."

ఇద్దరూ నిశ్శబ్దంగా ఉండిపోయారు. ఆ మౌనాన్ని చీలుస్తూ ఆమె అన్నది, "ఏం చేస్తున్నారు?"

అతడు తన చేతిలోని కాగితం వంక చూసుకొని పేలవంగా నవ్వుతూ చెప్పాడు.

"మీకేమన్నా మతిపోయిందా రేవంత్. రాజీనామా చేసి ఏమి సాధిస్తారు?"

అతను ఓ క్షణం మాట్లాడలేదు. తరువాత చెప్పటం ప్రారంభించాడు. గుండె లోతుల్లో లావాలా గడ్డ కట్టుకున్న వేదన అంతా మాటల రూపంలో ప్రవహించసాగింది. ఆమె అడ్డు రాలేదు. అతనిని చెప్పనిచ్చింది. అతడు ఆమెకి చెప్పటంలేదు. ఈ

ప్రపంచానికి చెబుతున్నాడు. కనిపించని ప్రజానీకాన్ని కళ్ల ముందు ఊహించుకొని, కళ్లు మూసుకుని మాట్లాడుతున్నాడు

"చదరంగం నా జీవితంలో ఎంతలా పెనవేసుకు పోయిందో మీకు తెలీదండీ. ఈ తెలుపు నలుపు గళ్లు నా జీవనయానంలో ఆరో ఏడు నుంచీ ఒక భాగ మయ్యాయి. అదో మహాయజ్ఞం. చదరంగాన్ని నేనెప్పుడూ ఒక ఆటలా భావించలేదు. ఒక ఋషిలా అర్ధరాత్రి మెలకువ వస్తే కప్పుకేసి చూస్తూ నైట్సునీ, రూక్సనీ ఊహించుకొనేవాడిని. గచ్చు నాపరాళ్లు గళ్లుగా ప్రత్యర్థితో పావులు జరిపేవాణ్ణి. భారతదేశపు మొట్టమొదటి గ్రాండ్ మాస్టర్ అవ్వాలన్న కేవలం ఒకే ఒక తపనతో, కుర్రవాళ్లు హాయిగా అనుభవించే ప్రతి ఆనందాన్ని నా పన్నెండో ఏటే వదులుకున్నాను. నా జీవితాన్ని పణంగా పెట్టి కృషి చేశాను. ఇదంతా నేను గర్వంగా చెప్పటం లేదండీ. నా బాధని చెప్పు కుంటున్నానంతే. ఇంత చేసి... ఇన్ని మెట్లు ఎక్కి... ఈ శిఖరం చేరుకున్న తరువాత... ఇప్పుడు... కనీసం నావైపు చూపుడు సూటిగా వేలైనా సారించ తాహతు లేని అనామకులందరూ అవాకులూ చవాకులూ పేలుతున్నారు. నా జీవితంలో ఒక భాగంగా పెనవేసుకుపోయిన చదరంగాన్ని నా నుంచి వేరు చెయ్యాలని ప్రయత్నిస్తున్నారు," అతడి గొంతు గద్గదికమైంది.

అతడి బాధని అర్థం చేసుకుంటున్నట్టు మౌనంగా ఉండి తరువాత అంది. "మీకు చెప్పేటంత గొప్పదాన్ని కానుకానీ, నాకెందుకో జపనీయుల తత్వ శాస్త్రం గుర్తొస్తుంది. సూక్ష్మాతిసూక్ష్మమైన 'అమీబా' నుంచీ అఖిలాండ శూన్యం వరకూ ఒక్క పెద్ద చక్ర మనీ, ప్రతి ప్రాణి అస్థిత్వమూ జీవితంలో ఒకచోట నుంచి ప్రారంభమై, సెమీ-సర్కిల్‌లో పైకి ఎగిరి మళ్లీ కాన్వెక్స్‌గా క్రిందికి దిగుతుందనీ, అలాంటి చక్రాల సముదాయమే ఒక జాతి, ఒక నాగరికత, ఒక ఇండి విడ్యువల్ జీవితపు పరిణామం అనీ వాళ్లు భావిస్తారు. ఉద్యోగమూ, తండ్రి కావటమూ లాటి తాత్కాలికమైన గెలుపులు సామాన్యుడి జీవితంలో ఉచ్ఛనీచ స్థాయీ స్థితుల్ని నిర్మిస్తే, మహానుభావుల జీవితాల్లో సెల్ఫ్-కన్‌స్ట్రక్షన్, సెల్ఫ్-డిస్ట్రక్షన్లతో ఈ పరిణామచక్రం బద్ధలై



విభిన్నరూపాలు చెంది, రేఖగా మారి ఎత్తుపల్లాలతో అత్యున్నత స్థాయికి చేరుకొంటుంది. అందుకే వారు గెలుపుని మర్చిపోయి ఓటమి నుంచి నేర్చుకుంటూ ఉంటారు."

"ఇప్పుడు నేనేం చెయ్యను?" నిస్సహాయంగా అడిగాడు.

"ఏం చెయ్యలేరు? మీరు ఏదైనా చెయ్యగలరు. జుట్టు అంటూ ఉండాలేగానీ ఎన్ని సిగలైనా వేయచ్చు. మీ చేతిలో ఆట ఉంది. దాంతో దెబ్బ కొట్టటం అంత కష్టమేమీ కాదు."

"దెబ్బ కొట్టటమా?" నవ్వేడు అతడు. "రేపే క్రీడా మండలి సమావేశం. రేవంత్ కళ్లల్లో హిప్నాటిక్ పవర్ ఉన్నదా, లేదా అని నిర్ణయించటానికి ఒక కమిటీని వేసినా ఆశ్చర్యపోనక్కర్లేదు."

"వారికన్నా ముందే మీరో ప్రకటన చేసేరను కోండి..."

"ఏమని?" ఆశ్చర్యంగా అడిగాడు. ఆమె చెప్పింది వింటుంటే చేతిలోంచి ఫోన్ జారిపోయింది. కష్టం మీద సంభాళించుకుని, "మీకేమన్నా మతి పోయిందా? ఏమిటి మీరంటున్నది?" అన్నాడు.

పూర్వపు సీరియస్‌నెస్ పోయి ఆమె మామూలుగా నవ్వేసింది. "మీరు ఆ పని చేయగలరు రేవంత్! నాకు తెలుసు. మీలో ఆ సామర్థ్యం ఉన్నది. మీ కృషీ, పట్టుదలా, మీ ఇరవై సంవత్సరాల చదరంగపు అనుభవం... వీటిని తక్కువ అంచనా వెయ్యొద్దు."

"కానీ ఏ మాత్రం పాడయినా అభాసుపాలవుతాం," అపనమ్మకంగా అన్నాడతడు.

'నా ప్లాన్ పాడవదు. పాడయినా ఇంతకన్నా పోయేది ఏమీలేదు," అన్నదామె. అతడి శక్తి మీద ఆమెకు అనుమానం లేదు. అతడికి కావాల్సింది ప్రోత్సాహమే అన్న విషయం ఆమెకు తెలుసు.

మరుసటి రోజు పేపర్లో పెద్ద అక్షరాలతో పడింది.

**REVANTH ANOUNCES BLINDFOLD**

"ఇండియన్ గ్రాండ్ మాస్టర్ రేవంత్ కళ్లల్లో వశీకరణ శక్తి ఉన్నదనీ, దానివల్లే అతడు ప్రత్యర్థుల ఆటని సులభంగా కట్టిస్తున్నాడని తోటి ఆటగాడు ప్రభాకర్ ఆరోపించాడు. అదే సమయంలో రేవంత్ వద్ద మంత్రించిన నిమ్మకాయ ఉండటం వల్లా, అంతకుముందు కొన్ని రోజుల క్రితం ప్రఖ్యాత రష్యన్ ఆటగాడు పోలన్స్కీ ఇచ్చిన యింటర్వ్యూలో, 'ఆ క్షణం నాకేమీ తోచలేదు,' అనటం వల్లా, చాలామంది ఈ ఆరోపణల పట్ల ఉత్సాహాన్ని చూపించారు. తనకు ఏ మానవతాతీత శక్తులూ లేవని నిరూపించుకోవటం కోసం రేవంత్ అత్యంత సాహసమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. ప్రత్యర్థి ప్రభాకర్‌తోపాటు ఆరుగురితో ఆయన బ్లైయిండ్ ఫోల్డ్ ఆడతారు. కళ్లకి గంతలు కట్టుకొని ఆడటంవల్ల, తన కళ్లల్లో అటువంటి శక్తి ఉంటే పని చెయ్యదనీ, అందువల్ల ఈ పోటీకి ఒప్పుకోవాలనీ ఆయన కోరాడు. మరోవైపు ప్రభాకర్ మాట్లాడుతూ, రేవంత్ కళ్లు శక్తిహీనమైన పక్షంలో అతడి ఆటని నలభై ఎత్తుల్లో కట్టి వెయ్యగలనని ప్రకటించారు. ఎంతో ఉత్సాహకరంగా సాగబోయే ఈ పోటీలకి పోలన్స్కీ రెఫ్రీగా వ్యవహరిస్తారు. ఈ పోటీలో గెల్చినవారితో పోలన్స్కీ ఆడవలసిన ఆట, కొన్నిరోజుల తరువాత ఢిల్లీలో జరుగుతుంది. ప్రాంతీయ క్రీడా మండలి మెయిన్ హాలులో రేపు ప్రొద్దున్న పదింటికి ప్రారంభం కాబోయే ఈ ఆసక్తిదాయకమైన ఆటలకి చదరంగంలో ఆసక్తి ఉన్నవాళ్లే గాక మామూలు ప్రేక్షకులు కూడా వందల సంఖ్యలో వస్తారని అనుకుంటున్నారు."

## 10

మరుసటి రోజు తొమ్మిదిన్నరకే, చదరంగం ఆట తెలీనివాళ్లు కూడా ఈ బ్లయిండ్ ఫోల్డు చూడటానికి అక్కడకి చేరుకోసాగేరు. చాలామంది రేవంత్‌కి మతి పోయిందనే అనుకున్నారు. కళ్లు మూసుకుని ఒక చదరంగపు బోర్డుని జ్ఞాపకం పెట్టుకోవడమే కష్టం. అలాంటిది ఒకేసారి ఏడుగురి బోర్డుల్లో ఆటని ఎలా జ్ఞాపకం పెట్టుకుంటాడు?

సరిగ్గా పది నిముషాల తక్కువ పదికి రేవంత్ కారు మండలి కార్యాలయం ముందు ఆగింది. అతడెవరితోనూ మాట్లాడలేదు. తలవంచుకొని హాల్లోకి వెళ్లాడు. పోలన్స్కీతో మాత్రం కరచాలనం చేశాడు.

అతడి ఏకాగ్రతని భంగం చెయ్యకూడదని పోలన్స్కీకి తెలుసు. అందువల్ల పలకరించలేదు.

తాను చెయ్యబోతున్నది సామాన్యమైన సాహసం కాదనీ, తన పరువు-ప్రతిష్ట, చదరంగంలో తనకున్న స్థానం అన్నీ ఈ ఆట మీదే ఆధారపడి ఉంటాయని రేవంత్‌కి తెలుసు. రూల్స్ ప్రకారం తను గెల్చినట్టేననీ, ప్రభాకర్ ఆరోపణవల్ల జరిగే నష్టం ఏదీలేదని, వాస్తవానికి అతను ఓడిపోయినట్లేనని కొందరు అన్నారు. కానీ రేవంత్ తన నిర్ణయం మార్చుకోలేదు. అప్పటికే ప్రజల్లో నాటుకుపోయిన అభిప్రాయాన్ని కూకటివేళ్లతో సహా పెరికివెయ్యాలి. అదే నిజమైన గెలుపు.

ప్రొద్దుటే అయిదింటికి లేచాడు. గదిలో ఒంటరిగా గంటసేపు కూర్చున్నాడు. అది మెడిటేషన్ కాదు. ఋషులు చెప్పే మెడిటేషన్ కంటే గొప్పది. కళాకారులూ, క్రీడాకారులూ తమ వృత్తిలో లీనమై చేసే యజ్ఞం. అతడు ప్రార్థిస్తున్నది భగవంతుని కూడా కాదు, తనలోని శక్తిని. దాన్నే భగవంతుడు అంటే అతడికి అభ్యంతరం లేదు.

తొలి పదినిముషాల్లో సముద్రపు కెరటాల వలె అలజడిగా ఉన్న ఆలోచన్ల హోరు తగ్గింది. మనసు ప్రశాంతమైంది. తరువాత అది దర్పణమైంది. ఏళ్ల తరబడి చేసిన సాధన దానికి సాయపడింది. సరిగ్గా గంట గడిచేసరికి అతడి మనోఫలకం మీద ఎనిమిది అడ్డుగళ్లు-ఎనిమిది నిలువుగళ్లతో ఒక చదరంగపు బోర్డు ముద్రింపబడింది. ఆ ఏకాగ్రత చెడకుండా అతడు అలాగే బయల్దేరి వచ్చేశాడు.

హాలు మధ్యలో ఒక వైపు మూడు, మరొక వైపు మూడు మధ్యలో ఇంకొకటి మొత్తం ఏడు బల్లలున్నాయి. వాటి మీద ఏడు చదరంగపు బోర్డులున్నాయి. మధ్య కుర్చీలో ప్రభాకర్, ఇటు ముగ్గురూ, అటు ముగ్గురూ కూర్చున్నారు. ఆరుగురూ చదరంగంలో ప్రావీణ్యులు.

పోలన్స్కీ ఏడుసార్లు టాస్ వేశాడు. రేవంత్ నాలుగుసార్లు కరక్ట్‌గా చెప్పాడు. మొదటి ఇద్దరితో నల్లపావులు. తరువాత ఆటగాడితో తెలుపు, ప్రభాకర్‌తో నలుపు, ముగ్గురితో తెలుపు.



అతడి కళ్లకి గంతలు కట్టబడ్డాయి. ప్రేక్షకుల్లోంచి ఇద్దరు ముగ్గురు వచ్చి వాటిని పరీక్షించారు.

బ్లయిండ్ ఫోల్డ్ ప్రారంభం అయింది. హాలు కిక్కిరిసిన జనం ఉత్సుకతతో చూడసాగేరు.

ఎడమవైపు మొట్టమొదట కూర్చున్న ఆటగాడు తన పావుని ముందుకు జరిపాడు. పోలన్స్కీ రేవంత్‌తో 'బోర్డ్ 1 ఎస్.కె.బి.3' అని చెప్పాడు. రేవంత్ మెదడులో సంక్షిప్తమైన చదరంగం బోర్డు ఏడుగా విడిపోయింది. ఇప్పుడు వాటి నిండుగా పావులు ఉన్నాయి. పోలన్స్కీ ఆ మాట అనగానే... బోర్డు నెంబర్ 1లో తెల్లపావు ముందుకు కదిలింది. నెమ్మదిగా 'పి.కె.4' అన్నాడు. అతడు చెప్పిన ప్రకారం పోలన్స్కీ అతడి తరఫున పావుని కదిపి రెండో బల్ల దగ్గరికి వెళ్లాడు. అతడితో పాటు రేవంత్ కూడా నడిచాడు. బోర్డ్ నెంబర్-2... అలా ఏడుగురితో ఏడు ఎత్తులు వేసి మళ్లీ మొదటి బోర్డు దగ్గరికి వచ్చేసరికి ఆ ఆటగాడు తన నైట్‌ని కదిపాడు. అష్టావధానంలోలా తన మొదటి ఎత్తు జ్ఞాపకం ఉంచుకొని రెండో ఎత్తు వెయ్యాలి. వచ్చి తన సీట్లో కూర్చుని రేవంత్ రెండో ఎత్తు చెప్పాడు. అతడి స్మృతిపథంలో ఏడు చదరంగం బోర్డులూ స్పష్టంగా కనబడుతున్నాయి. హాల్లో సూది పడితే వినబడేటంత నిశ్శబ్దం. అతడో ఋషిలా ఉన్నాడు. పోలన్స్కీ మాటలు మాత్రం అతడి మెదడుని చేరుతున్నాయి. వాటికి జవాబు ఇస్తున్నాడు. కనులు తెరచి ఆడే వారి కంటే అరగంట ఎక్కువ టైమ్ ముందున్నాడు.

రెండు గంటలు గడిచేసరికి ఇద్దరు రిజైన్ చేసేరు. 42వ ఎత్తులో మరొకరు వదులుకున్నారు. మిగతా వారిదేముంది. మరో అరగంటలో తప్పు కున్నారు. అతడిని తికమకపెడుతున్నది ప్రభాకర్ ఒక్కడే. అతడేమీ తక్కువ ఆటగాడు కాదు. భారత దేశపు మాస్టర్స్‌లో ఒకడు.

బ్లయిండ్ ఫోల్డ్ ఆటగాడిని కన్ఫ్యూజ్ చెయ్యటం పావుల్ని ఎక్కువ చంపకూడదు. బోర్డు మీద ఎన్ని పావు లుంటే అంత మంచిది. ప్రభాకర్ అదే టెక్నిక్ ఫాలో అవుతున్నాడు.

తరువాత అసలు యుద్ధం ప్రారంభం అయింది. రేవంత్ బలం అంతా అతడి గుర్రాల్లోనే ఉంటుందని తెలుసు. అందుకే తన బిషప్‌ని, రెండు రూక్స్‌నీ ఇచ్చేసి రేవంత్ తాలూకు రెండు గుర్రాల్నీ తినేసాడు.

నైట్స్ పోగానే రేవంత్ తన క్వీన్ మీద ఆధార పడ్డాడు. సరిగ్గా నాలుగెత్తుల్లో దాన్ని బైటికి తీసుకొని శత్రుపక్షంలో జొరబడ్డాడు. ప్రభాకర్ పది ఎత్తుల తరువాత ఏం ఆడతాడా అన్నది అతడు ఊహించ గలుగుతున్నాడు. ఈ కళ ఒక్క బాబీఫిషర్‌కే ఉన్నదని ప్రతీతి. అతడు పదిహేను ఎత్తుల ముందే ప్రత్యర్థి ఎత్తుని 'ఫోర్స్' చేయగలిగేవాడట.

ప్రభాకర్ తన క్వీన్‌ని ఇచ్చి రేవంత్ క్వీన్‌ని తినక తప్పలేదు. రేవంత్ తన రూక్స్‌ని రంగంలోకి తీసుకొచ్చి ప్రభాకర్ బిషప్ మీద పడ్డాడు. అతడి బిషప్, రేవంత్ రూక్ పోయినయ్. ఈ యుద్ధంలో ఇద్దరి పాన్స్ టపా టపా ఎగిరిపోయినయ్. అప్పటివరకూ ఒకే కోణంలో ఆలోచిస్తున్న ప్రభాకర్ బోర్డు చూసి ఉలిక్కిపడ్డాడు. అప్పటికే సగం పావులు ఖాళీ అయి, బోర్డు దాదాపు ఖాళీగా ఉంది. మరోలా చెప్పాలంటే రేవంత్ మెదడు కూడా అంత క్లియర్‌గానూ తయారయిందన్నమాట. అంతేకాదు, రేవంత్ ఫేవరెట్లయిన నైట్స్‌ని తినేందుకు గానూ ఆట ప్రారంభంలో ప్రభాకర్ తన బిషప్‌ని, రెండు రూక్స్‌ని వదులుకున్నాడు టేబిల్ మీద పావులు తక్కువ అయ్యేకొద్దీ రూక్ విశ్వవిహారం చేస్తుంది. చదరంగా తెలిసినవారికి ఈ విషయం విదితమే. ఇప్పుడు దాదాపు టేబిల్ ఖాళీ అయిన స్థితిలో రేవంత్ రూక్ సాయంతో 'స్వయంగా' రాజుని తీసుకు వస్తున్నాడు.

మరో నాలుగెత్తులు ఆడేసరికి ప్రభాకర్‌కి ఒక విషయం తెలిసిపోయింది. రేవంత్ తన నైట్స్‌ని తినడు. ఖాళీ అయిన టేబిల్ మీద నైట్స్ ఎందుకూ కొరగావు. మరోవైపు రేవంత్ తాలూకు రూక్ స్వైరవిహారం చేస్తోంది. టేబిల్ ఖాళీ అవటం గమనించకపోవటం లోనే తను పప్పులో కాలు వేశాడు.

ఇప్పుడిక రేవంత్ కళ్లకి గంతలు కట్టుకొని ఆడినా, నాలుగు కళ్లతో ఆడినా ఒకటే. తను ఎలా ఆడదామనుకున్నాడో సరిగ్గా దానికి వ్యతిరేకంగా ఆడించి, తనతోనే బోర్డు ఖాళీ చేయించాడు. ఇంకో

నాలుగెత్తుల్లో ప్రత్యర్థి తన కింగ్‌కి, నైట్‌కి ఫోర్క్ చెయ్యటం ఖాయం. ఆట కొనసాగించి లాభంలేదు. టైమ్ చూశాడు. నాలుగు ఎత్తులకి అయిదు నిముషాలు మాత్రమే ఉంది. ఆడేకొద్దీ ఫూల్ అవటం తప్ప మరికొంతసేపు ఆడి సమయం వృథా చెయ్యటం అనవసరం.

లేచి నిలబడి, ''నేను వదులుకుంటున్నాను,'' అన్నాడు.

దూరంగా ఉండటం చేత రేవంత్‌కి అతడి మాటలు వినపడలేదు. ప్రథమంగా కరతాళధ్వనులు వినపడ్డాయి. తరువాత తల దగ్గిర పోలన్స్కీ వేళ్ల స్పర్శ తగిలింది. ఆయన స్వయంగా కళ్లగంతలు విప్పుతూ 'కంగ్రాట్స్ మై బాయ్,' అంటున్నాడు. తను గెల్చానని అప్పుడతడికి అర్థమైంది. ఈలోపులో జనం చుట్టు ముట్టారు. చాలాసేపట్నుంచి మూసుకుని ఉండటం చేత కళ్లు మండుతున్నాయ్. నీళ్లు కూడా కారు తున్నాయి. అయితే ఆ నీళ్లు మంట వల్ల వచ్చినవి కావు. ఆనందం వల్ల వచ్చినవి. హర్షాతిరేకాన్ని అనుభవిస్తే తప్ప ఆ అనుభూతి అర్థం కాదు. ప్రభాకర్ కూడా వచ్చి కరచాలనం చేసేడు. కెమెరాలు క్లిక్ మంటున్నాయి. ఎవరో ఏడు చదరంగం బోర్డులనీ ఫోటోలు తీస్తున్నారు.

''చాలా గొప్ప విజయం సాధించావ్,'' అభినందిస్తున్నట్టు అన్నాడు పోలన్స్కీ.

''ఇలాటి పందెం ఆడవలసివస్తే మీరు ముప్పై మందితో ఒకేసారి బ్లయిండ్ ఫోల్డ్ ఆడలేరూ? నిజం చెప్పండి.''

పోలన్స్కీ అతడివైపు నవ్వుతూ చూశాడు. రేవంత్ అన్నది నిజమే. వరల్డ్ ఛాంపియన్ కార్పోవ్ కళ్లకి గంతలు కట్టుకుని డెబ్బైమందితో ఆడగలడని ప్రతీతి.

కళ గొప్పది, అందుకే కళాకారుడికి ఎప్పుడూ సంతోషం లేదు. వెళ్లేకొద్దీ సాధించవలసింది ఇంకా కనబడుతూనే ఉంటుంది. ఆ తపనతోనే విషాదమూ, ఆనందమూనూ.

టి.వి. కెమెరాలు నిశ్శబ్దంగా తిరుగుతూ ఉన్నాయి. ఆటోగ్రాఫ్ చేస్తూ అతడు ఆలోచిస్తున్నాడు. గెలుపుకీ ఓటమికీ తేడా ఎంత చిన్నది...! ఒక చిన్న తప్పుడు ఎత్తువేసి ఓడిపోయి ఉంటే, హర్షాతిరేకంతో ఇప్పుడు చప్పట్లు కొడుతూన్న ఈ జనం, హేళనతో ఎగ తాళి చేసి ఉండేవారు. కనీసం ఈ చిన్న ప్రయత్నాన్ని అర్థం చేసుకొని ఉండేవారు కూడా కాదు.

ఆ క్షణం అతడికి చిత్రమైన అనుభూతి కలిగింది. గెలుపుకీ ఓటమికి అతీతమైన భావంతో అతడో ఎత్తైన శిఖరం మీద నిలబడి ఉన్నాడు. కళ్లమీద పడుతున్న సూర్యరశ్మికి చేతులు అడ్డు పెట్టుకుని వేల వేలమంది జనం అతడి నిష్క్రమణని చూస్తున్నారు. అతడు ఋషిలా పైపైకి వెళ్లిపోతున్నాడు.

అంతా క్షణకాలవే. క్షణంలో అతడు మామూలు మనిషయ్యాడు. ఆ క్షణమాత్రపు అనుభూతిలో అహంగానీ, గర్వంగానీ లేవు. జీవితం తాలూకు గొప్ప సత్యం ఉంది.

(ఇంకా ఉంది)





# గాలికీ కులముంది..



* సాయిపద్మ



*1972లో వైద్యుల కుటుంబంలో జన్మించిన సాయిపద్మ పోలియో వల్ల వీల్ ఛెయిర్‌కే పరిమితమైనప్పటికీ అనేక రంగాల్లో తన ప్రతిభను కనపరిచి విశేషమైన కీర్తి గడించారు, సామాజిక సేవా రంగంలో. మూగ, బధిర అనాథ పిల్లల కోసం 'గ్లోబల్ ఎయిడ్' అనే సంస్థను స్థాపించి వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మరోవైపు తన అభిరుచి మేరకు సాహిత్యం, సంగీతం, చిత్రలేఖనం రంగాల్లో ప్రవేశించచి నిపుణత సాధించారు. కొన్ని కవితలు, కథలు, విమర్శనా వ్యాసాలు రాసారు.*

*తీవ్ర అనారోగ్యంతో ఏప్రిల్ 15, 2024న విశాఖపట్నంలో మరణించారు. వారి స్మృతిగా ఈ కథ.*

అదో గాడ్పు మధ్యాహ్నం. వాళ్లని దింపిన బస్సు అంపకాలు పెట్టి చేతులు దులిపేసుకున్న తండ్రిలా హడావిడిగా అపస్వరపు హారన్ రోదన చేసుకుంటూ వెళ్లిపోయింది. దూరం నుంచి ఇదే ఇల్లు చూపించాడు నారాయణ. దగ్గర పడుతున్నకొద్దీ ఏదో దిగులుగా, గుండెలు చిక్కపట్టినట్టు అనిపించింది అమృతకి. ఆమె హ్యాండ్ బాగ్‌లో ఉన్న అమృత మత్సకంటి వెడ్స్ నారాయణస్వామి గౌడ్ అని ఉన్న శుభలేఖ ఒక్క సారిగా బరువెక్కినట్టు, ఒకానొక వేసవి జూన్ నెల ఉబ్బరం అంతా మొహంలోకి వేడిగాలిలా కొట్టి నట్టయి... నారాయణ చేతిని పట్టుకుంది, అప్రయత్నంగా. సెకనులో టెన్షన్‌తో ఉన్న నారాయణ మొహంలోకి ధైర్యపు నవ్వు పాకి వచ్చింది. చేతిని వత్తి పట్టుకున్నాడు. నేనున్నాగా... అన్నట్టు.

నిజానికి అది పెద్ద ఇల్లేం కాదు. కానీ కళకళ లాడుతూ ఉంది. పెద్ద ఆవరణ, ఒక ప్రక్కగా గేదెల కోసం వేసిన షెడ్, గుమ్మాలకి మామిడి తోరణాలు. యేవో రకరకాల పూసలతో అల్లిన ఇంకో తోరణం, పెద్ద అరుగులు, అరుగు మీద వాల్చిన దీవాన్ అనిపించే మంచం. ఇంకో రెండు ప్లాస్టిక్ కుర్చీలు. "ఇదే మా నాన్న ఆఫీసు," నవ్వాడు నారాయణ. అంతే కులాసాగా నవ్వుదామని ప్రయత్నించి విఫలం అయింది అమృత.

పెద్ద అరుగుల పక్కన ఉన్న మూడు మెట్లు దాటి వెళ్లారు అమృత, నారాయణ. సమయం పద కొండు గంటలవుతోంది. ఇంకో గంట ముందు వచ్చి ఉంటే బాగుండేది అనుకున్నాడు నారాయణ. ఇంట్లో ఎవరూ లేనట్టుగా ఉంది. ఇల్లు చల్లగా, నారాయణకి వేడిగా, జ్వరం వచ్చినట్టుగా ఉంది.

"బాపూ... ఉన్నవా?" అడిగాడు నారాయణ.

"లగ్గం చేస్కొని వచ్చినవా... చెప్పనీకి వచ్చి నవా??" ఖంగుమంది లోపల నుండి ఒక స్వరం. వినటానికి పెద్ద గొంతుక కాకపోయినా, అందులో ఉన్న ధిక్కారం, అసహనం, అమృతకి వొళ్లు జలదరిం చింది.

"జేస్కొని వద్దినాలయుండే... కార్డంపిన.. అందలే...! "నారాయణ సమాధానం, అతనే సమాధానపడనట్టుగా లోపల నుండి గభాల్న వచ్చిన నారాయణ తండ్రి నర్సిమ్మ, వెనకాలే వచ్చిన తల్లి పార్వతిలను... నారాయణ పరిచయం వేరేగా చేయ నక్కరలేనట్టుగా ఉన్నారు అనిపించింది.

అయిదు నిమిషాల పాటు, అంతా నిశ్శబ్దం. అమృత గోడల వైపూ, గోడలకి తగిలించిన ఫోటోల వైపూ చూడటం మొదలెట్టింది. కొత్తగా వెల్ల వేసిన గోడలు, వాటిపై వంకర టింకరగా తగిలించిన పసుపు రంగుకి తిరిగిన ఫోటోలు, చాలావరకూ రాజకీయ నాయకులతో తీయించుకున్నవి, కండువాలతో, ఎక్కడా గోడ కనబడనంతగా కిక్కిరిసి ఉన్నాయి. అటక మీద బాగా తోమిన, ఇత్తడి, స్టీల్ పెద్ద గిన్నెలూ, గంగాళాలతో ఒక షాప్ ఉంది అనుకుంది అమృత. ఒక్కసారి ఆ గిన్నెలన్నీ వచ్చి తలమీద పడితే, ఉక్కిరి బిక్కిరి అయినట్టు అనిపించి, అంతే గబగబా విని పిస్తున్న మాటలకి గభాల్న పై చూపు మాని టకీమని తలదించుకుంది.

మాటలు ఇత్తడి గంగాళాలు మీద పడ్డట్టు, బరువుగా అదుపు లేకుండా పడుతున్నాయి, "ఎమ్రా కొడకా... లగ్గానికి ఈ కులం తక్వ దెక్కడ దొరికిన్దిరా నీకు... గా కాలేజ్ల ఇసంటి ఇజ్జత్ తీసే పన్లా నువ్ నేర్చింది?..." కొన్ని బూతులు అమృతకి అర్థం కాలేదు.

నారాయణ తల దించుకున్నాడు. "అది గాదె నాయనా... నేను ప్రేమించిన... నీకు సమజైతలే..."

నర్సిమ్మ అందుకున్నాడు- "ఏందిరా నాకు సమ జయ్యేది... గాడ్ల కొడకా... నీ కొల్లు కొవ్వెక్కి ఏమైంది అంటం ఎక్వ అయ్యింది..." నర్సిమ్మ దృష్టి క్షణంలో కాసేపు అమృత మెడలో పచ్చగా కనిపిస్తున్న కొత్త సూత్రాల తాడు మీద, మరో సెకను ఆమె పొట్ట మీదా పడింది. లీలగా ఎత్తుగా కనిపిస్తున్న ఆమె పొట్ట పై పడి, నొసలు చిట్లించి భార్య పార్వతి వైపు చూసాడు. ఆమె కూడా, అతని అనుమానాలతో ఏకీభవించినట్టు అనిపించగానే... అందుకున్నాడు.

"నువ్వేది సమజైతలే దన్నావో సమజైంది రా బిడ్డా... కానీ నువ్వోటి యాదుంచుకో... లోకం నువ్వు పొంచాయిచ్చినట్టుగా ఏం మారలే... కులం తక్వ పిల్లని... ఎవరిది?... మాలదేనా... చేస్కుంటే... నీకు పుట్టి పోరగాల్లని మన కులపొల్లు అను... అందునా మనకో ఇజ్జత్, ఉండాయిగా... నామాటనివే.. లగ్గం సంగతి మర్చిపో...!"

ఒక్కసారి గాలి స్తంభించినట్టయింది. అమృత మనసులో, చెవుల్లో హోరు... తను వింటున్నదేమిటి? పెళ్లి చేసుకున్నాం కదా... మర్చిపోవటం ఏంటి? కబేళాలో తల్లి నుండి విడిపోయిన పిల్లమేకలా, నారాయణ వైపు చూసింది. అతను అభావంగా తండ్రి వైపే చూస్తున్నాడు. ఒక్కసారి అతన్ని హత్తుకోవాలి ఇక్కడే, ఇప్పుడే అనిపించింది. తప్పేముంది? రహస్యంగా ఎన్నో రాత్రులు గడిపి, కలగాపులగంగా జ్ఞాపకాలు పెనవేసుకున్న శరీరాలే కదా అవి.

కానీ వాళ్ల చూపుల్లో తెలీనిది ఏదో ఆమెని అక్కడే ఆపేసింది. మూకీ సినిమాలో దృశ్యంలా వాళ్లు మాట్లాడుకునేవి ఏవీ వినబడటం మానేశాయి. అమృత అక్కడే కూలబడింది.

విసురుగా నారాయణ చేయి తనని లేపేదాకా జరిగేదంతా ఒక కలలాంటి దృశ్యంలా, ఏదో ఏదో జరిగిపోతున్నట్టు... అనిపిస్తూనే ఉంది. "లే... మనం పోదాం... ఇంతవరక అయింది చాలు...!" కలలోని మనిషిలా అతని వెంట నడుస్తోంది అమృత. గుమ్మం దాటుతుండగా పార్వతి దుఃఖ స్వరం- అంత మోజుంటే... పండినవ్ కదా కొడకా.. ఉంచుకొబట్టి... లగ్గమే కావాల్నా..??"

ఆ దుఃఖం, ఆ స్వరం, అందులోని తెలీని ఒక భయం, అది కప్పేసే అహంకారం అమృతను చాలా కాలం వెంటాడాయి. అలా వచ్చేసిన మర్నాడే అమృత, నారాయణ అక్కడకి ఇరవై కిలోమీటర్ల దూరంలోని మండల హెడ్ క్వార్టర్స్‌లో, ఒక కార్పోరేట్ కాలేజీలో టీచర్లుగా చేరారు.

హోరున ఒకటే గాలి వీస్తోంది. ఆకాశం మూసేసి ఏదో పూర్తిగా సూర్యకిరణాలకి గుడ్ బై చెప్పేసినట్టుగా ఇంత చీకటిగా, మబ్బుగా, దిగులుగా ఉందేంటి వాతావరణం కాలేజీ నుండి నడిచొస్తూ అనుకుంది అమృత. చాలా నీరసంగా ఉంటోంది, మళ్లీ డాక్టర్ దగ్గరకి వెళ్లాలి, ఇవాల్టికి అబార్షన్ అయి రెండు నెలలు అని మనసులోనే బరువుగా లెక్కేసుకుంది. పిచ్చి గాలి వీస్తోంది, మరి వర్షం ఎంత పడుతుందో తెలీదుగానీ... మనసులో హోరున ఆలోచనలతో, కాలేజీకి దగ్గరగా తీసుకున్న ఇంటికి నడుస్తోంది. రెండు నెలల క్రితం అర్థరాత్రి, నెప్పితో మొదలైన రక్తస్రావం, కొన్ని వర్షాల్లా మొత్తం, పరిసరాల్నీ, మనసునీ, శరీరాన్నీ ఖాళీ చేసి కడిగేసినాక నీ వదిలింది కాదు... అది కూడా ఇలాంటి ముసురురోజే... ఒక గంట నెప్పి వోర్చుకొని, ఇక భరించలేక నారాయణని లేపింది. పాపం... చాలా గాభరా పడ్డాడు. వెంటనే హాస్పిటల్‌కి తీసుకువెళ్లేసరికే, అబార్షన్ జరిగిపోయింది. ఆగని రక్తస్రావం ఒకవైపు, విపరీతమైన నీరసం ఒకవైపు, నారాయణలో తెలీని రిలీఫ్ మరోవైపు- ఇవన్నీ అమృతని బాధించినాయి. ఆమెకి, ఒక ప్రక్క సపర్యలు చేస్తూనే, నారాయణ అన్నమాట "పోనీలే పెళ్లికి ముందు కడుపులో పడ్డ టోడు, ఆడి లెక్క ఇక్కడితో సరి. ఊరుకో... మనం ఇంక ఎవరికీ లెక్క చెప్పక్కర్లా...!" వాడుతున్న మందుల వల్ల శరీరపు బ్లీడింగ్ తగ్గి... మనసులో బ్లీడింగ్ మొదలైంది అమృతకి.

అబ్బా...

పిచ్చి గాలి... కిటికీ రెక్కలు వేసానో లేదో, గ్యాస్ ఆపానో లేదో అనుకుంటూ ఇంటికొచ్చేసింది అమృత. వచ్చేలోగా చిరుజల్లు మొదలై, ఒక్కసారి మనసు ఆహ్లాదంగా అయింది. క్లాసుల్లేకపోతే నారాయణ వచ్చేసి ఉంటాడు. ఏదన్నా చేసిపెడదాం అను కుంటూ... గుమ్మందాకా వచ్చి, ఏదో సంభాషణ వినపడి ఆగిపోయింది.

అత్తగారు పార్వతి గొంతు వినబడుతోంది. "నాయన బీమారున్నడు... చెట్టంత కొడుకు ఇంటికి కాకుండా పోయిండని... ఆనికి నేను సమజాయిస్త మల్ల... మీరైతే ఇంటికి రాండ్రి... కులం తక్వ అయితేనేమి... కడుక్కుంటే పాయె... బిడ్డ పోయింది

కదా... నాయన బాలేడని పగోల్ల గోస ఎక్వ అయి పాయె, మల్ల రెండేల్ల సంది ఎలక్సన్లు ఉన్నయి.. యాదుందిగా మల్ల... ఐనా ఏదో పని మీద రోజూ పూర్ల రాబట్టగా నువ్వు... దాన్ని గూడా నవుకరీ మాన్పించి... తోలకరా... తిన్నమా... పండామా అన్నట్టుగాక ఎందుకీ ఖరాబ్ పన్లు...!!'' ఇంకా ఏదో అనబోతూ అలికిడి విని ఆపేసింది.

ఇంట్లో కొచ్చిన అమృతని, నారాయణ మొహ మాటంగా, పార్వతి అభావంగా చూసారు.

"అమ్మొచ్చే చూడు... జరంత చాయ్ పెట్టు...!!" నారాయణ ఆదేశించాడు.

'అమ్మయ్య... అనుకుంటూ వంటింట్లోకి వచ్చి పడింది అమృత. చాయ్ పత్తి వేసి కుతకుతలాడుతున్న వేడినీళ్లలా ఉంది ఆమె అంతరంగం. ముందు గదిలో పార్వతి, నారాయణ కాస్త గొంతు తగ్గించి మాట్లాడు కోవటం వినిపిస్తూనే ఉంది.

అమృతకి సడన్‌గా, తను పెరిగిన సోషల్ వెల్ఫేర్ హాస్టల్ గుర్తొచ్చింది. ఏదో దగ్గరలో గ్రామం నుండి ఎవరో సోషల్ వర్కర్ తీసుకొచ్చి అమృతని చేర్పించి పోయాడు, ఐదేళ్ల వయసులో అని హాస్టల్లో చెప్పటమే. అతను చెప్పిన వివరాలతో, ఇంటి పేరుతో, ఆమెకి కేస్ట్ సర్టిఫికేట్ చేయించారు హాస్టల్ వాళ్లు. తర్వాత ఆమె కోసం ఎవరూ రాలేదు. ఇటు బీసి గ్రూప్‌లో, 'మార్కులు బాగా వచ్చినంత మాత్రాన, నీ రిజర్వేషన్కి వేం సరితూగుతామా,' అని చేర్చుకోక, అటు ఎస్సీ గ్రూప్‌లో, 'తెల్లగా, అందంగా, ఏ బేమ్మర్ల, కమ్మో రమ్మాయిలా,' ఉన్నదని, వెలి వేసిన సంఘటనలు గుర్తు వచ్చాయి, యూనివర్సిటీకి వచ్చేసరికి మరో బాధ-తను మాట్లాడే మాట బట్టి, యాస బట్టి, ఆమె ఎవరో, ఏ జిల్లా, ప్రాంతం, వర్గం వాళ్ల అక్రమ లేదా సక్రమ సంతానమో తెలుసుకోలేకపోవటం. నేనెవర్ని, ఏ గ్రూప్ నాది? అని ప్రశ్నించుకుంది అమృత. చాయ్ పెట్టలోగా తేలే విషయమా అది...

అలా అనుకోగానే అమృతకి చప్పున నవ్వు వచ్చింది.

మరో వారానికి, అమృత చేస్తున్న ఉద్యోగం మాని, ఇల్లు ఖాళీ చేసి నారాయణతోపాటు అధికారికంగా అత్తారింటికి వెళ్లింది. నువ్వు నీరసంగా ఉన్నావు. తేరుకున్నాక మళ్లీ ఉద్యోగం గురించి ఆలోచిద్దాంలే అని నారాయణ అన్నాడు. ఇరవై కిలో మీటర్లే కదా... తను రోజూ తిరగటం ఎంతసేపు.. అయినా మగాణ్ణి, అవసరం లేకపోవచ్చు. కానీ ఉద్యోగం మానేసి నేనేం జెయ్యాలె.. అన్నాడు నారాయణ. నీరసంగా నిజమేనంది అమృత.

మరో ఉక్కపోత మధ్యాహ్నం. చావడి అనబడే వరండాలో నర్సిమ్మ ఆఫీసు అనబడే చీడీ మీద కూర్చొని వడ్లు ఏరుతోంది అమృత. చాలానే పనులు వచ్చేసాయి నాకు అనుకుంటూ. వడ్లు ఏరటం, పనమ్మాయి. రమణతో వాటిల్ని దంచటం, బట్టలు గుంజటం, వంటకి కావాల్సినవన్నీ సిద్ధం చేయటం, అంట్లు తోమటం, ముఖ్యంగా అడక్కుండా వంటింట్లోకి వెళ్లకపోవటం, వెనకాల మొక్కల పని చేయటం.. ఎన్ని వచ్చేసాయో. భలే అనుకుంది అమృత. పనమ్మాయి రమణ ఇంకా రాలేదు. అదృష్ట వంతురాలు.. దాని మొగుడు మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వస్తాడు, వాడికి భోజనం పెట్టి, సర్దుకొని



అప్పుడు వస్తుంది నెమ్మదిగా అనుకుంది అమృత. ఇక్కడికి వచ్చిన దగ్గరనుండీ నారాయణ ఇంట్లో ఉండటమే తక్కువ అయింది. పొద్దున్న హడావిడిగా ఏడో గంట కల్లా తయారై కాలేజీకి వెళ్లిపోతాడు, మళ్లీ వచ్చేది సాయంత్రం ఐదు దాటాకే, అప్పటికే కొంత మంది కుర్రాళ్లు, రాజకీయపక్షులు కూర్చొని ఉంటారు. టీలు తాగేసి, వాళ్లు వూరి మీద పడతారు. మళ్లీ వచ్చేది ఏ రాత్రికో, అది చాలా సహజం మగాడికి అంటుంది అత్త పార్వతి. పైగా తన మొగుడు ఎలా వారాల తరబడి ఉంచుకున్న దాని ఇంట్లో ఉండేవాడో చెప్తుంది. చివరికి అమృత వాళ్ల కులంలో పుట్టినా ఎంత అదృష్టవంతురాలో చెప్పటంతో ఆ లెక్చర్ ముగు స్తుంది. అమృత సహనంగా వింటూ ఉంటుంది. అత్త తిన్నాక, అమృత తింటుంది. పార్వతి, తను తినగానే, గిన్నెలు వదిలేసి, వంటగది తాళం వేసేస్తుంది. నారాయణ కోసం తీసిపెట్టి... అమృత తింటుంది.

మామ నర్సిమ్మకి నిజంగానే ఆరోగ్యం బాలేదు. అందుకే అత్తారింటికి వచ్చిన నాలుగు నెలలకే అమృత మళ్లీ నెల తప్పటం ఒక భూకంపంలా ఫీల్ అయ్యారు, తల్లీ కొడుకులు. నారాయణ రెండు రోజులు మొహం మాడ్చుకున్నాడు. మరో రెండు రోజులు ఆలోచిస్తు న్నాను అన్నాడు. ఇంకో రెండు రోజులు విసుక్కు న్నాడు, కొంచెం జాగ్రత్త తీసుకోవచ్చు కదా అని.

జాగ్రత్త ఎవరు ఎలా తీసుకోవాలో అమృతకి అర్థం కాలేదు. ఇంకో రెండు రోజులు తల్లీ, కొడుకులు తలుపులు వేసుకొని తెగ మాట్లాడుకున్నారు. తర్వాత ఒక రాత్రి నారాయణ మొదలెట్టాడు.

"ఇంకా, నిన్ను చేసుకోవటం కూడా పూర్తిగా వొప్పుకోలేకపోతున్నాడు బాపు. ఇంకోసారి చూద్దాంలే... ఈసారికి తీయించేసుకో.. అమ్మ మా డాక్టరమ్మ తానికి తీసకెల్తంది," అన్నాడు. అదీ అయింది, ఆ పల్లెటూరు పెంకుటింటి ఆస్పత్రిలో, మళ్లీ గర్భం ఖాళీ అయింది. ఎందుకింత కష్టం అయింది... ఇది ఎన్నో అబార్షన్? అడిగింది పెళ్లికి ముందు చేయించుకున్న రెండు అబార్షన్లు తలచుకుంటూ... పైకి 'ఒకటి' అని చెప్పింది అమృత, తిట్టుకుంటున్న డాక్టర్‌కి.

"ఈసారి త్వరగా గర్భం వస్తే కష్టం. ప్లాన్ చేసు కోవాలిగానీ ఇదేంటి? చదువుకున్నానన్నావు మళ్లీ... లూప్ పెడుతున్నా ప్రస్తుతానికి," చెప్పింది డాక్టర్. నిశ్శబ్దంగా తలాడించింది అమృత. ధ్వంసమైన మనసుతో, నెలల తరబడి రక్తస్రావంతో అమృత అదో మాదిరి మనిషి అయింది. చుట్టూ నిశ్శబ్దంగా ఉండేది అమృతకి, మధ్యలో పసిపిల్ల ఏడ్పులు తప్ప ఏదీ వినబడని నిశ్శబ్దం.

యూనివర్సిటీ హాస్టల్లో రాణి గుర్తొచ్చింది అమృతకి, రాణికి వాళ్ల మావయ్యతో పెళ్లి అయింది, చదువు కోసమని వెల్ఫేర్ హాస్టల్లో ఉంచారు. వాళ్ల మావ వ్యవసాయం... రాణి కనబడ్డ పుస్తకమల్లా చదివేది, ఏదో ఉద్యమాల్లో తిరిగేది... మొగుడంటే రాత్రికి ఆకలిగా చుట్టుకొనే చేతులు... వంట సరిగ్గా లేదని తిట్లూ... పిల్లల పెంపకమూ కాదు... స్నేహానికి పొడిగింపు పెళ్లి... స్నేహం కూడా మీ హక్కు... ఎదగండి... అడగండి..." ఇలా ఏవేవో చెప్పేది. పొద్దుటి నుండీ పనిచేసి అలసి పడుకున్న అమృతకి... బరువైన కోరిక చేతల వల్ల వచ్చే మెలకువ రాణిని ఎందుకు గుర్తుకు తెస్తుందో అర్థంకాదు.

వడ్లు ఏరుతూ ఎక్కడికి వెళ్లిపోయాను అని నవ్వు కుంటుంటే... "ఏం పిల్ల... గట్ల నవ్వతావేంటి... మీ అత్త లేదా?" అత్త పార్వతి ఫ్రెండ్ పోచమ్మ వచ్చి చతికిల బడుతూ అరుగు మీద.

పొద్దున్న నారాయణ తండ్రి మీటింగ్ పెడితే... మధ్యాహ్నం అతను నిద్ర పోతున్నపుడు ఆ వంతు అత్త పార్వతిది. అప్పుడు మరో ఇద్దరు ఆడవాళ్లు నెమ్మదిగా అరుగు మీదకి చేరుతారు, పప్పులు చెరుగుతూనో, వడ్లు ఎరుతూనో అందర్నీ చెరిగి పడేస్తారు. అత్త పార్వతి ఎన్ని మాటలు ఆడినా మంచి మేనేజర్. ఆ మీటింగ్ అయ్యేలోగా, ఏ. చింతపండు వలిపించటమో, పప్పులు బాగు చేయించటమో చేయిన్చేస్తుంది. వాళ్లు రాగానే మళ్లీ అమృత అక్కడ ఉండటానికి వీలు లేదు, మొక్కలు ఎండిపోతున్నాయి అంటుంది, మరేదో పని చెప్పి పెరట్లోకి పంపుతుంది. సరిగ్గా అదే టైంకి పనమ్మాయి రమణ వస్తుంది. అమృతకి ఒక

అదో గాలిలేని నెమ్మది సాయంత్రం. ఎండ సాయంత్రంలోకి మారకుండా పెళపెళలాడుతోంది ఇంకా. పొద్దున్న బట్టల పని మిగిలిపోయింది అంటే, రమణ రాగానే... నేను సాయం చేస్తానమ్మా అన్నది. అమృత, రమణ కలిపి బట్టలు గుంజి ఆరేస్తున్నారు. రమణ ఒక న్యూస్ పేపర్ లాంటిది అమృతకి. విన్నా, వినకపోయినా వూళ్లో విషయాలన్నీ చెప్తానే ఉంటుంది. ఎవరు ఏం చేస్తున్నారో, ముఖ్యంగా పల్లెటూళ్ల పుకారు అంతా దానికి తెలిసినట్టుగా ఎవరికీ తెలీదు. 'మా బావ చెప్తడమ్మా...' అని నవ్వేస్తుంది. పెళ్లి చేసుకొని ఈ ఊర్లకొచ్చి పడిన... నీ లెక్క... అని మళ్లీ నవ్వుతుంది. తల్లీ తండ్రి రోజువారీ కూలి పనుల్లో, ఊరూరా తిరిగేవాళ్లు... అన్ని ఊర్లు, యాసలూ నావే అంటుంది. అంత చదువుకొని, ఉద్యోగం చేయ కుండా నిశ్శబ్దంగా, స్నేహంగా ఉండే అమృత అంటే దానికి చాలా ఇష్టం. చాలాసార్లు అడిగేస్తుంది కూడా. ఏదో నౌకరీకి పోవచ్చుగా... ఇంట్లోనే ఉన్నావే అని. నా ఉద్యోగం గురించి నువ్వు తప్ప ఇంకెవరూ అడగటం లేదు... అని అమృత మనసులోనే నిట్టూరుస్తుంది.

బట్టలు ఆరేస్తూ, ఇద్దరూ కలిపి బట్టలు పిండుతూ, అమృత ఆలోచిస్తోంది. ఈ ఇంటికి వచ్చి రెండేళ్లు అయింది. గత ఆరు నెలలుగా నారాయణని చూడటం, అంటే ఒక ఫ్లాష్లో తప్ప మాట్లాడింది లేదు. వడ్డిస్తే, ఫోన్లు మాట్లాడుతూ తినటం, తర్వాత అలసి నిద్రపోవటం. ఎలెక్షన్లు దగ్గర పడ్డాయి. నర్సిమ్మ కోల్పోయిన పంచాయితీ గిరి నారాయణ ద్వారా మళ్లీ తిరిగి వస్తుందని ఇంట్లో అమృత తప్ప అందరూ ఆశ పడుతున్నారు, ఇంటికి వచ్చే చుట్టాలతో సహా. అమృతకి శారీరక గాయాలు తగ్గాయి... భర్తకి అవసరం లేని శరీరం, మనసుకి బరువుగా తోస్తోంది. ఇంట్లో అమృత అనే మనిషి ఉందని అందరూ మర్చిపోయి చాలాకాలం అయింది, కొంచం శుభ్రంగా ఉండే పని మనిషి, అంతే... నారాయణకి కోపం, విసుగు ఎక్కువ య్యాయి. పార్టీ కార్యాలయం పెట్టాడు. ఇంటికి ఇంకా రావటం మానేసాడు. అక్కడ ఆడా, మగా అందరూ రాత్రంతా ఉంటారట అమ్మా... రమణ న్యూస్.

స్నేహితురాలు దొరికినట్టు, ఇద్దరూ కలిసి పనిచేస్తారు. మధ్యలో అమృత వేరే వంట గదిలో టీ పెట్టి ఇస్తుంది. 'పాలేళ్ల కోసం ఉన్న వంట షెడ్లో కూడా గ్యాస్ ఉంది కదా... పూజగది ఉన్న వంటిల్లులోకి వెళ్లద్దు నేను లేనప్పుడు,' అని పార్వతి చెప్పినప్పటి నుండీ, అమృత వంటింట్లోకి వెళ్లటం మానేసింది. అమృత కడిగి ఇచ్చిన గిన్నెలు మళ్లా పార్వతి కడుక్కుంటుంది. ఇంట్లో మగాళ్లు, చుట్టాలు ఉంటే, ఆ కడుక్కోవటం, సణుక్కోవటం ఇంకాస్త ఎక్కువ అవుతుంది. ఎలా కులం, ఆచారం అన్నీ మంట గలిసాయో మధ్య మధ్యలో చెప్తూ ఉంటుంది. ఆమె కాబట్టి కడుక్కొని ఎంత శుభ్రంగా ఉంటోందో చెప్తుంది... 'మరి నాతో కాపురం చేస్తున్న, నీ కొడుకుని ఏం పెట్టి కడుగుతావ్?' అనే ప్రశ్న ఎప్పుడూ అమృత కళ్లల్లో, పెదాల వెనుక నిలిచిపోతుంది.

"అముర్తా... ఓ అముర్తా టీ నీళ్లు పెట్టేటిది లేదా?..." పార్వతి గదమాయించింది.

"పోతున్నా అత్తమ్మా..."

గుమ్మం దాటిందోలేదో, పోచమ్మ అడుగుతోంది, "గిట్ల అమూర్త అచ్చి, దినాము పది నెలలయిుండ్లా... ఇగ నీల్లాడేది గెప్పుడు మల్ల...?"

వెంటనే అందుకుంది పార్వతి- "ఆ... సదూ కున్నోల్లు... ఏం పడ్తరో... రా మల్ల... కుక్క మూతి పిందెలూ... కులం తక్వ పిల్లలూ అని..."

అబార్షన్ బాధ తట్టుకోలేక అమృత అరుపుల్లా మూలుగుతుంటే, తలుపు చేరవేసి, నర్సుతో కబుర్లాడు తున్న పార్వతి మొహం అమృత కళ్ల ముందు కదలాడు తోంది. ఆరోజు కూడా ఆలస్యంగా వచ్చి, ఎప్పుడూ ఏడుపుగొట్టు మొహమే... నా పేరు ఈసారి ఎలక్షన్ లిస్టులలో ముందుంది.. బాపు చాలా సంతోషిం చిండు- అని చెప్తున్న నారాయణ మొహం కూడా కొత్తగా కళ్ల ముందే ఉంది. టీ నీళ్లతో పాటు అమృత మనసు ఉడుకుతోంది. బయట వాతావరణం అమృత మనసులాగే... ఉడకపోతగా గాలి స్తంభించినట్టుగా ఉంది.

అమృతకి ఏదీ ఇష్టంగా అనిపించటం లేదు.. కడుపు లేని వేవిళ్లు, పచ్చిదనం అంటే ఇదే. అమృతకి దుఃఖం ఎక్కువై నవ్వు వస్తోంది. అమృత గొంతు వినబడిందంటే రమణ వచ్చిందన్న మాట. గత సంవత్సరంగా ఇంట్లో ఉన్నవాళ్లు, ఇంటికి వచ్చే వాళ్లు, అందరూ ఎలక్షన్ల గురించే మాట్లాడుకుంటున్నారు. వోట్లు, జన సమీకరణ, ఎవరు ఏ ఎత్తులు వేస్తే ఎలా చిత్తు చేయాలో... గొప్పలు వినీ వినీ చెవుల్లో హోరు మొదలైంది. అమృతకి . అలానే ఏదో వింటోంది రమణ మాట్లాడుతుంటే... హటాత్తుగా, పెరట్లోకి వచ్చాడు నారాయణ. వెనుక ఇంకెవరో ఒకబ్బాయి ఉన్నాడు. పార్టీ ఆఫీసులో ఏదో చేయించాలి, పెరట్లో ఉన్న పెద్ద కర్రలు పట్టుకుపో, అంటూ వచ్చాడు. సరిగ్గా అప్పుడే బట్టలు గుంజిన నీళ్లు అతనిపై పడ్డాయి.

''ఏమే వచ్చేటిది తెలీదా... మాల లంజా...'' గద్దిస్తూ అన్నాడు నారాయణ, రమణని.

''లేదయ్యా, పొరపాటైంది...'' సంజాయిషీగా అంది రమణ.

అమృత ఉండబట్టలేకపోయింది- ''అలా అంటావేంటి? మధ్యలో కులం ప్రసక్తి దేనికి? నీతో ఏదీ పొరపాటు అవదా..?'' నెమ్మదిగా చెప్తున్నాను అనుకుంటూనే అరిచింది!

ఆగాడు నారాయణ. ''మధ్యన నీకెందుకు... నీ కులం మనిషనా...?'' ఆ మాటలో వ్యంగ్యం తగలరాని చోట దెబ్బలా తగిలింది అమృతకి.

అర్థం కాలేదు అమృతకి- ''అదేంటి? ఆమె, నేనూ ఒకటేనా...?'' ఊరుకోవాలి అనిపించలేదు ఆమెకి.

మళ్లీ మెత్తటి వ్యంగ్యపు నవ్వు ఒకటి విసిరాడు నారాయణ. ''కాదు, మీరిద్దరూ ఒకటి కాదు... అది కులంలో పుట్టి, అందులోనే పెళ్లాడి, అందులోనే చస్తాది... దానివల్ల నాకో నాలుగు వోట్లు అయినా వస్తాయి. నీ వల్ల ఏంటి లాభం... నాలుగు పోయిన కడుపులు... మాలదాని మొగుడనే బిరుదునా...?? నారాయణ ఎప్పుడు వెళ్లాడో తెలీదు.

ఒక్కసారి గాలి స్తంభించింది అమృతకి. అక్కడే ఉన్న అరుగు మీద కూర్చుంది. రమణ కళ్లల్లోకి చూడాలని అనిపించలేదు. ఒక్కసారి దాహం వేసింది... ఎక్కిళ్లు. రమణ గ్లాసుతో నీళ్లు తెచ్చింది. తల తిరుగుతున్నట్టుగా ఉంది అమృతకి. త్వరత్వరగా మిగతా బట్టలు ఆరేస్తోంది రమణ.

నెమ్మదిగా అంది అమృతతో- 'ఏంటో కులం కులం అంటారుగానీ... నా వరకూ రానేలేదమ్మా... అవసరం అయినప్పుడు తప్ప నన్నెవరూ అంటుకోలేదు. వయసు పిలిచినప్పుడు తప్ప మావోడు కూడా ముట్టుకోలేదు. కులం లేకుండా కౌగలించుకోవటానికి పిల్లలు లేరు ఇంకా... అందుకే కులం నన్ను తాకలేదు కాబోసు...!''




గజిబిజి గాలి క్రమబద్ధం అయినట్టు... నీళ్లల్లో ఉక్కిరి బిక్కిరి అయిన ముఖం బయటకి పెట్టి ఊపిరి పీల్చినట్టు అనిపించింది అమృతకి. ఇక్కడ గాలి కులం కంపు కొడుతోంది. ఏ వాడ గాలి ఆ వాడలోనే తిరగాలి కదా...!

మరో ఆహ్లాదకరమైన సాయంత్రం. గేటు తీసుకొని వస్తున్న అమృతని

అసహనంగా, కోపంగా చూసాడు నారాయణ. అతని చుట్టూ ముగ్గురు ఉన్నారు, పార్టీ కుర్రాళ్లు.

. "ఎక్కడికి పోయావు? వారం రోజులుగా... అసలే దగ్గరలో ఎలెక్షన్లు... నీకసలు బుద్ధుందా..." ఇంకేదో అనబోయి, చుట్టూ ఉన్నవాళ్లని చూసి తమాయించుకున్నాడు.

"లోపలికి రా... నీతో మాట్లాడాలి..." అమృత గొంతులో ఉన్న ఏదో స్వరం అతన్ని ఆమె వెంట వెళ్లేలా చేసింది. లోపలికోస్తున్న ఇద్దర్నీ చూసి పార్వతీ, పడక్కుర్చీలో నిద్రపోతున్న నర్సిమ్మ... ఒక్కసారి సర్దుకున్నట్టుగా అయారు.

అమృత, నారాయణని లోనికి రానిచ్చి తలుపు వేయగానే... గదిలో గాలి కూడా అలానే సర్దుకుంది. అమృతకి ఆ ఇంటికి వచ్చిన మొదటిరోజు గుర్తుకు వచ్చింది.

అమృత, నర్సిమ్మ పడక్కుర్చీకి ఎదురుగా ఒక కుర్చీ లాక్కొని కూర్చుంది. పార్వతి చేయి అప్రయత్నంగా, ఆమె నోటి మీదకి వెళ్లింది.. నారాయణకి భలే కోపం వచ్చింది.

"ఏంటీ... డ్రామా... అసలే అక్కడ... ఎలక్షన్ల లెక్కలు మారుతున్నాయని మేము తలగొట్టక చస్తుంటే...??" అన్నాడు.

అమృత, తన చేతిలో కాగితాలు నారాయణకి ఇచ్చింది.

"ఏంటి ఇవి?" అన్నాడు అసహనంగా..!

అమృత నెమ్మదిగా చెప్పింది- "అవి రెండు కవర్లు. ఒకటి సిటీలో డాక్టర్ ఇచ్చిన రిపోర్ట్, నేను తల్లిని అవటం కష్టం, పెళ్లికి ముందు, తర్వాత నువ్వు చేయించిన అబార్షన్ల వల్ల నాకు ట్యూబ్స్ బ్లాకేజ్ ఉందని, తల్లిని కావటం ఇంచుమించు అసంభవం అని చెప్పిన రిపోర్ట్. నేను నా ఫ్రెండ్ రాణి దగ్గర ఉండి, అన్ని టెస్టూ చేయించుకున్నాను...!!"

ఒక్క నిమిషం ఆగి - మళ్లీ చెప్తోంది అమృత, ఆగి ఆగి వీచే గాలిలా... మంద్రంగా...

"ఇక... నీకు చాలా అవసరమైన రెండో కవరు, అమృత నారాయణ గౌడ్ అనబడే నన్ను, ఈ పంచాయితీకి మీ పార్టీ తరపున అభ్యర్థిగా నిలబెడుతూ, ఇచ్చిన నామినేషన్ ఫారం. మిగతా ఫార్మాలిటీలు అన్నీ నేను పార్టీ ఆఫీసులో పూర్తి చేసాను... గడువులోగా సబ్మిట్ చేసేయండి.. లేకపోతే మన కుటుంబం పరువు... ఇజ్జత్..." నర్సిమ్మ వైపు చూస్తూ నవ్వింది అమృత.

కూర్చున్న కుర్చీనే దబాయిస్తున్నట్టు కొట్టాడు నర్సిమ్మ. నీరసంగా ఉన్నా రాజుకుంటోంది స్వరం, "ఏమే... నువ్వు చెప్పబట్టంగనే టికెట్ ఈనికి గదేమన్నా నీ మామగారిల్లు అనుకొంటివా... తక్వ బుద్ధుల సంటివే...!" హూంకరించాడు.

నిశ్శబ్దపు గాలి ఎందుకో అసహనంగా కదిలింది నలుగురి మధ్య. ఫోన్ రింగ్ అయింది, చిరాగ్గా చూసేడు నారాయణ. ఫోన్‌లో చేసేదేవరో చూడగానే ఎలక్షన్లో చేసే నమస్కారం లాంటి గౌరవం అలముకుంది..!

"బాపూ... పార్టీ ప్రెసిడెంట్ రాజన్నగారు...!" చెప్పాడు తండ్రితో...

"గదేదో... స్పీకర్ అంటివి కదా ఫోన్ల... గది నొక్కరా... ఈమెగారి రుబాబు ఏందో తెలుస్తోంది. మూడు తరాల బట్టి పార్టీనే నమ్ముకొని ఉన్నం. మనకి కబురీయకుండా మార్చేనికి గదేమన్న వాని ఉంచుకున్న లంజనా..?" హూంకరించాడు నర్సిమ్మ.

వణికే చేతులతో నారాయణ స్పీకర్ ఆన్ చేసాడు.

"నారాయణా... ఇది నీ తెలివి అయి ఉండదు.. భలే నచ్చారోయ్... ఎలా అన్నా మీ నాన్న మాస్టర్ కదా... వూరికి... అమ్మాయి వచ్చింది, అన్నీ చెప్పింది, అసలే లేడీ రిజర్వేషన్ అవుతుందేమో అని ఆలోచిస్తా తల బద్దలు కొట్టుకుంటా ఉంటే, ఒక దళిత మహిళకి టికెట్ ఇచ్చిన మొదటి పార్టీ మనదే అవుతుంది అక్కడ... మనకి విన్ గారంటీ... అన్నీ రెడీ చేస్తున్నాం, పంపిస్తాం... మా అమృతమ్మ జాగ్రత్త... నాన్నని

అడిగానని చెప్పు... కోడలి ద్వారా మళ్లీ అధికారంలోకి వస్తున్నాడు... ఇంకా అంతా నీదే, నీ పెళ్లాం ప్రెసిడెంట్ అయితే చక్రం తిప్పేది నువ్వే కదయ్యా... భలే చేసుకున్నావోయ్ పెళ్లి... నచ్చావోయ్... పైకొస్తావ్," నారాయణని మాట్లాడనియ్యకుండా రాజన్న మాట్లాడిన మాటలతో, హోరు గాలి వచ్చి వెలసినట్టు అయింది వాతావరణం.

ఆనాటి సాయంత్రపు మెత్తటి వ్యంగ్యం గుర్తొచ్చింది అమృతకి.

అప్పటికే, పార్వతి, నర్సిమ్మ నిలబడి ఉన్నారు. నారాయణ బ్లాంక్ అయ్యాడు. "నువ్వు.. ఇదేంటి.. ఇదెలా...?"

ఒకనాటి సాయంత్రపు మెత్తటి వ్యంగ్యం గుర్తొచ్చింది అమృతకి. "నాలుగు వోట్లు రావు అని చెప్పావు కదా... నా కులంతో... ఇప్పుడు అదే కులం, నీ కుటుంబం అడ్డు పెట్టుకొని ఈ పంచాయితీ నాలుగు వేల వోట్లు సంపాదించుకో... ఇదే మాట చెప్పి, నా కులపోళ్ల నీ కులపోళ్ల వోట్ల బాధ్యత నీదే... పార్టీ ఆఫీసులో అదే చెప్పాను... ఆ ఇంటి కోడల్ని... సాధించుకునే కులంలో పుట్టినదాన్ని... నాకు టికెట్ ఇవ్వండి అని... మా ఫ్రెండ్ రాణి కూడా అదే చెప్పింది. చదువుకున్న అమ్మాయిలు, తక్కువ కులాల్లో లేరని అన్నారు కదా... చూపిస్తున్నా.. మీ లెక్కలకు సరిపోయే అమ్మాయిని... టికెట్ ఇవ్వండి అని... నీ ఇంటి పేరు మీద, నా కులం లెక్క మీద ఇచ్చారు టికెట్. పండుగ చేసుకో... ఇక అన్ని వోట్లు నీవే... పదవి మాత్రం నాదే...." అమృత నెమ్మదిగా ఖచ్చితంగా చెప్పింది..!

పార్వతి ఏదో మాట్లాడబోయి... అమృత చూపు చూసి మానుకుంది.

అమృత చెప్తోంది... తనకు తను చెప్పుకుంటున్నట్టుగా... "నాదీ అనే ఇల్లు, కుటుంబం కోసం నేను చాలా భరించాను నారాయణా... పిల్లలంటే నాకు చాలా ఇష్టం... నాకు లేని బాల్యాన్ని... ఇంటినీ... కుటుంబాన్నీ... వాళ్లకి ఇద్దామనుకున్నాను. నువ్వు చెప్పినప్పుడల్లా మరో మాట మాట్లాడకుండా గర్భం ఖాళీ చేసుకున్నాను... ఎందుకు అంటే... నువ్వు తప్ప నాకు వేరే ఏదీ తెలియలేదు, వేరే ఇల్లు అంటే ఎక్కడికి వెళ్తాను అని భయపడేదాన్ని. నువ్వు గుర్తు చేసేదాకా నా కులం, దాని ప్రాధాన్యం నాకు తెలియలేదు. విచిత్రం ఏమిటంటే. నీ ఇంట్లో నా కులం నప్పదు. కానీ... నాతో కాపురం చేయచ్చు.

"తక్కువ జాతి పిల్లని, అనాధని పెళ్లి చేసుకున్నాననే ఉదారత ఫ్రీగా దొరుకుతుంటే... మొత్తం కుటుంబం అది ఆనందంగా మోస్తున్నట్టు అనుభవిస్తారు... ఇప్పుడు నావల్లే వచ్చిన ఈ పంచాయితీ గిరి కూడా అనుభవించు...! అలా అని... నేనేదో సాధిస్తున్నాను అనుకోకు. నా గర్భం కాలటం... ఏదో గుడిసెలు కాలిన సంఘటన కాదు.. డబ్బులిచ్చి వదిలించుకోవటానికి. నా నష్టానికి పరిహారం ఎలానూ ఇవ్వలేవు. కానీ... నన్ను నేను బలపరచుకోవాలి... అని నాకు అర్థం అయింది. ఇక్కడ గాలి కూడా కులం కంపు కొడుతోంది. ఇవే వాడల్లో సందుల్లో తిరిగి తిరిగి... అలా అన్ని వాడల మీదుగా తిరిగి రానీ... తరతరాల కంపు కొంచం తగ్గనీ... ఈ కుల పిచ్చి, భయం తగ్గాలంటే... తక్కువ కులాల మహిళలకి సీట్లు... మీలాంటి ఎక్కువ కులాల పురుషులకి వోట్లు రాబట్టే పని అప్పచేప్తే ఎలా ఉంటుంది...??" పెద్ద పెట్టున నవ్వింది అమృత.

అలా వెళ్లి, దేవుడి వంటింట్లోని ఫ్రిజ్లో మంచి నీళ్లు తాగింది.

"నీ కొడుకుతో కాపరానికీ, ఇంటెడు చాకిరీకి... నీ గొప్పలు వినటానికీ పనికొచ్చిన ఈ మాలపిల్ల, మనవల్ని ఇవ్వటానికి పనికిరాలేదా అత్తమ్మా...?" అని తన గదిలోకి వెళ్లి తలుపేసుకుంది. గదిలో మిగిలిన ముగ్గురి మొహాలపై, గాలి నాట్యం చేస్తోంది...!

ఇంటి బయట కొత్తగా వేసిన తాటాకు పందిరి మీద సరిగ్గా ఇంకా కుదరని తాటాకులు రెపరెపలాడుతున్నాయి. అప్పటిదాకా ఉగ్గబట్టిన గాలి వీచటం వల్ల కాబోసు బహుశా...! ❀

# ఏవో.....కొన్ని గుర్తొస్తున్నాయి



## వంశీ
## చెట్టుకింద ప్లీడరు 1

ఆ వేళ సాయంత్రం స్రవంతీ మూవీస్ ఆఫీస్‌లో ఉన్న నా దగ్గరకొచ్చిన చంటికి సత్యంగార్ని పరిచయం చేయబోతే, "తెల్సు ఇంతకుముందు సినిమా షూటింగుల్లో చూసేనుగదా?" అన్నాడా చంటిగారు.

"మనం చెయ్యబోయే సినిమాకి ఈయనే ఎగ్జిక్యూటివ్," అంటే, "అలాగేనండి," అన్నారు.

ఎప్పుడూ చంటి కూడా వచ్చే ఆ తణుకు రామ చంద్రరావు "మరి ఆఫీసు ఓపెన్ చేసేద్దామండీ?" అన్నాడు.

"మేం వుండే డైరెక్టర్స్ కాలనీలోనే మ్యూజిక్ డైరెక్టర్స్ రాజన్-నాగేంద్ర ఇంటిపైన ఒక ఫ్లాటు ఖాళీగా వుంది. ఒకసారెళ్లి చూసుకోండి," అన్నారు సత్యంగారు.

"ఇంక చూసుకునేదేముంటదీ?" అంటా ఆయన కూడా వెళ్లి ఆ ఓనర్స్‌తో అన్నీ మాట్లాడుకుని ఫర్నీచరదీ తెచ్చి సర్దేసేకా ఓపెన్ చేసేసిన ఆఫీసుకి అక్కడే వున్న సత్యంగారు సరే హరి అనుమోలు కూడా తరచూ వస్తున్నాడు.

ఆ సాయంత్రం వచ్చిన మీడియేటర్ పళని యప్ప మొన్న రిలీజై బాగా ఆడ్తున్న తంత్రం అనే ఒక మలయాళం సినిమా మాకు చూపిస్తే బాగుందని పించింది.

అయితే, సీరియస్‌గా ప్రవర్తించే ఆ పిరికి లాయర్ మమ్ముట్టీ పక్కన హీరోయిన్ లేదు. పాట ఒక్కటి కూడా లేదు. మరి కామెడీ మచ్చుకైనా కనపడలేదు. ఇవన్నీ మనం యాడ్ చేసుకుంటే కాస్త మామూలు సినిమా అయిపోయినా బానే ఉంటది అనిపించింది.

లేడీస్ టైలర్ సినిమా తర్వాత బిజీ అయిపోయిన భరణికి ఆ తంత్రం సినిమా చూపించి, అనుకున్నవన్నీ చెప్పి చర్చించేకా, "మరి పని మొదలెడదాం," అన్నాను.

ఆ వేళ పొద్దుట ఆఫీసులో నేను కూర్చునున్న సిట్టింగ్ రూమ్‌లోకొచ్చిన చంటి, "తెలుగులో తీద్దామనేసి మొన్నో తమిళ సినిమా కొన్నాం గదండీ... మళ్లీ ఇదేంటీ?" అన్నాడు.

"మొన్న తీసుకున్న ఆ తీర్థ కరయినిలే సిన్మాని స్రవంతీ మూవీస్ వాళ్లకిచ్చేస్తే డబ్బులిచ్చేస్తారు. ఈ సినిమాలో హీరోగా రాజేంద్రప్రసాద్ బాగుంటాడనిపిస్తుంది," అన్నాను.

"సరే," అంటా నేను చెప్పినట్టే చేసినాళ్ల నమ్మకానికి జోహార్లు.

మరా తంత్రం పని మొదలెట్టేక ఆవేళ పొద్దుట నా దగ్గరకొచ్చిన మేకప్‌మెన్ కుమార్, "హీరోయిన్‌కి ఒక కొత్త అమ్మాయిని తీసుకొస్తాను చూస్తారా?" అన్నాడు.

"అలాగే," అన్నాను.

మర్నాడు మధ్యాహ్నం ఆ కుమార్‌తోపాటు ఒకమ్మాయి, వాళ్లన్నయ్యా వచ్చేరు. ఇప్పుడో సినిమా చేస్తుందిగానీ అది మధ్యలో ఆగిపోయిందంటా కొంచెం ఎక్కువగా మాటాడ్తున్న ఆళ్లన్నయ్య చెపుతుంటే ఆ అమ్మాయి మాత్రం పరమ సైలెంటుగా కూర్చుని తిరుగుతున్న ఫ్యాన్ని చూస్తుంది. పలకరిస్తుంటే పొడిగా సమాధానాలు చెప్తుందిగానీ, జీవితంలో ఏదో పోగొట్టుకున్న బెంగతో ఉన్నట్టనిపిస్తుంది. వయసులో ఉన్న ఇలాంటోళ్లేం పోగొట్టుకుంటారు? వాళ్ళుల్లో ఏ కుర్రోడితోనో ఎఫైరు తప్ప ఇంకేముంటదీ అనుకుంటా అడుగుతుంటే అదేం చెప్పకుండా మిగతావి చెపుతుంది. తన పేరు దేవీ అంట. వాళ్లది రాజమండ్రిని ఆన్చి వున్న బొమ్మూర్రంట. కూచిపూడి నాట్యం తెల్సిన తను, వాళ్లక్క వాణితో కల్సి పోగ్రామ్స్ ఇచ్చిందంట.



ఆఫీసులో ఆ సిటింగ్ రూమ్ పరుపు మీద కూర్చున్న ఆ దేవిని కాసేపలాగిలా కదిపేకా ఈ అమ్మాయి హీరోయిన్‌గా పర్లేదు బానే వుంటదేమో అనిపించటంతో ఇంకెవరితోనూ ఎలాంటి డిస్కషనూ చెయ్యకుండా, 'సరే ఐతే మరి,' అనేసుకున్నాను.

తిరిగెళ్లేటప్పుడు ఆ అమ్మాయి కూడా వచ్చిన ఆళ్లన్నయ్య, "నా పేరు శీను అండి," అన్నాడు.

"అయితే?" అన్నాను.

"మీకో విషయం చెప్పాలనుకుంటున్నాం. ఇప్పుడు చెప్పమంటారా?" అనాగినతను నేను 'చెప్పు' అనకుండానే, "ఎస్వీ వెంకన్నబాబుగారు మా చెల్లికి పేరు మార్చారండీ," అన్నాడు.

"ఏవని మార్చేరు?" అన్నాను.

"కిన్నెర."

*

"సిరి సినీచిత్ర అన్న పేరు రిజిస్టర్ చేసేం ఫిలిం చాంబర్లో," అన్నాడు చంటిగారు.

"బాగుంది," అని నేనంటుండగా అప్పుడే ఆ గదిలోకొచ్చిన *గాలికొండపురం రైల్వేగేటు* నిర్మాతైన సుబ్రమణ్యంరాజుగారు, "ఇన్నాళ్లకి తీరికైందండీ నాకు," అన్నాక, అనకాపల్లి విషయాలూ వాళ్ల అసలు వూరైన అమలాపురం దగ్గర్లో వున్న ఉప్పలగుప్తం విషయాలూ మాటాడతా, "ఈ చంటిగారి స్క్రిప్టు పని మొదలైందాండీ?" అన్నాడు.

"అయ్యింది. రూమ్‌లో రాసుకుంటున్నాడా భరణి," అన్నారు సత్యంగారు.

"దీని తర్వాత మనం స్టార్ట్ చేద్దాం. మరి మన స్క్రిప్టు పని కూడా మొదలెట్టగూడదా?" అన్నారు రాజుగారు.

'అలాగే' అన్నానుగానీ, మొన్న తీసిన అన్వేషణ అంత తృప్తినివ్వటంలేదీ *గాలికొండపురం రైల్వేగేటు* స్టోరీ లైను. యద్దనపూడి సులోచనారాణిగారు వర్క్ చేసి వుంటే ఏవన్నా గమ్మత్తుగా ఉండేదేమోగానీ, ఆవిడ చెయ్యలేదు.

ఏదో చెయ్యాలి, ఏదో జరగాలి అంటా ఆలోచిస్తున్న నాకు డిటెక్టివ్ యుగంధర్‌ని క్రియేట్ చేసిన కొమ్మూరి సాంబశివరావుగారు గుర్తుకొచ్చే టప్పటికి, 'అరె!' అనుకున్నాను. 'అసలెప్పుడో గుర్తుకు రావాల్సిన నాకు ఇంతా లస్యంగా గుర్తుకొచ్చారేం టాయనా?' అని కూడా అనుకున్నాను.

నాలుగు నల్లని చుక్కలు, మోటారుకారులో శవం, గణగణ మోగిన గంట, పారిపోయిన ఖైదీ... ఇలాగ ఒకటా రెండా చిన్నప్పుడు పనలవూడి సుందరయ్య కొట్లోనూ, రామచంద్రపురం ఆ బుర్రే వీర్రాజు కిళ్లీకొట్లోనూ చదివిన డిటెక్టివ్ నవలలన్నీ గుర్తు కొచ్చేస్తున్నాయి... ఆ సాంబశివరావుగారంటే ఇంతా అంతా గానంతిష్టం నాకు.

ఈ సత్యంగారికి ఆయన పరిచయం ఉన్న సంగతి గుర్తుకొచ్చి అడిగేను.

"అవును. ఆయన నవలలు నాలుగు రీప్రింటు చేసుకోడానికి రైట్స్ కొన్నాను," అన్నారు.

"ఆ మధ్యెప్పుడో కలిసినప్పుడు లంగ్స్ ప్రాబ్లమ్, నడుస్తుంటే ఆయాసం అన్నారు. ఇప్పుడెలాగున్నారో మరి," అన్నారు సత్యంగారు.

నార్త్ ఉస్మాన్ రోడ్లో వెళ్తూ కుడిపక్క బజుల్లా రోడ్లోకి తిరిగినప్పుడు రైట్లో మొట్టమొదటి ఇల్లాయన్దే.

మేం వెళ్లి కూర్చున్న కాసేపటికి నవ్వుతా వచ్చినా కొమ్మూరి సాంబశివరావుగారు మా ముందు కూర్చున్నారు. ఫోటోల్లో అదీ ఏమాత్రం కనపడని ఆయన్నే చూస్తున్న నేను, 'అయితే ఈయనా ఆ డిటెక్టివ్ యుగంధర్నీ, అతని అసిస్టెంటు రాజునీ, లేడీ అసిస్టెంటు కాత్యానీ క్రియేట్ చేసిందీ?' అనుకుంటా బుష్ షర్ట్ వేసుకుని బక్కపల్చగా వున్న ఆయన్నే చూస్తున్నాను.

నన్నాయనకి పరిచయం చేసిన సత్యంగారు, "ఇతను మీర్రాసిన డిటెక్టివ్ నవలలే గాకుండా సోషల్ నవలలు కూడా చదివాడు. అసలు విషయానికొస్తే చలంగారి భక్తుడు. అలాగే పరిచయం అయ్యాడు నాకు," అన్నారు.

"ఒన్ ట్వెంటీ టూ రూటు బస్సెక్కి తిరువణ్ణామలై వెళ్లాను. నాన్నగారి ఆశ్రమంలోకెళ్లి ఆయన్ని కలిసొచ్చేను," అన్నాను.

చాలా ప్లెజంట్‌గా నవ్విన సాంబశివరావుగారు, "నాకు స్వయానా పెదనాన్న ఆ గుడిపాటి వెంకట చలం. చిన్నప్పుడు గుడిపాటివారు దత్తత తీసుకోడం వల్ల ఇంటిపేరు మారిపోయింది," అన్నారు.

"ఆయన రాసినవన్నీ చిన్నప్పుడు చదివేసి ఉంటారుగదా మీరు?" అన్న నా వెర్రిబాగుల ప్రశ్నకి నవ్వినా సాంబశివరావుగారు, "నేను నడిపిన మంజూష పత్రికలో చాలా రాయించేవాడ్ని పెదనాన్నతో. అసలు నేను సోషల్ నవలలు రాయడానికి ప్రేరణ మా పెదనాన్నే," అన్నారు.

"మరి ఎక్కువ సోషల్ నవలలు ఎందుకు రాయలేదూ?"

"వాటికంటే డిటెక్టివ్స్‌కే ఎక్కువ డిమాండ్ కాబట్టి."

వచ్చిన పని గురించి మాటాడ్డం మానేసి, "దగ్గర దగ్గర తొంభై నవలలు రాసేరుగదా? వాటిల్లో సినిమాలుగా వచ్చిన నవలలు ఎన్ని గురువుగారూ?" అన్నాను.

"ఎన్నో లేవు... పట్టుకుంటే లక్ష, ఒక చల్లని రాత్రి, నకిలీ మనిషి."

"అంతేనా?"




“ఒకటి నేనే ప్రొడ్యూస్ చెయ్యడం మొదలెట్టాను గానీ, మధ్యలో ఆగిపోయింది.”

“అసలు మీ యుగంధర్ క్యారెక్టర్‌కి సరిపడే ఆర్టిస్టుగా ఎవర్నునుకున్నారు గురువుగారూ?”

“ఎస్వీ రంగారావు. నా కోరిక తీర్చకుండానే వెళ్లి పోయారాయన,” అంటుంటే అప్పుడు చూసేను ఆయన ఒకో చేతికీ ఆరేసి వేళ్లున్నాయి. పెన్ను పట్టు కుంటే పట్టు ఉండదుగదా మరెలా రాస్తారూ? అదే ఆయన్నడిగితే చెప్పేరు. అలాంటి టైములో టేప్ రికార్డ్ చేస్తే, దాన్ని వింటా స్క్రిప్టు తయారు చేసేవారంట వారి శ్రీమతి శ్యామలాదేవిగారు.

“గురువుగారూ...అసలు మీరు ఫొటో వేయడాని కిష్టపడరు ఎందుకండీ?” అన్నదానికి నవ్వేసినాయన, “ఏదైనా గొప్ప నవల రాసినప్పుడు వేసుకుందారను కున్నాను... ఇంతవరకూ రాయలేదు గదా! ” అంటా నవ్వేసేరు.

“మీ సర్ నేమ్ కొమ్మూరి గదా... మరి ఖ బదులు జ రాస్తారెందకూ?”

“అవుని కౌ అంటారు గదా ఇంగ్లీషులో దాని స్పెల్లింగ్ చెప్పు?” అనాయనడుగుతుంటే మధ్యలో కొచ్చేసిన సత్యంగారు అసలు మేం వచ్చిన పనేంటో చెప్తుంటే, కళ్లు మూసుకుని విన్నాయన, “సిగరెట్లు బాగా కాల్చెయ్యడం వల్ల, ఊపిరి సరిగ్గా పీల్చుకోలేని అవస్థ ఇప్పుడు. నాకిష్టమైన వాకింగ్ కూడా చెయ్యలేక పోతున్నాను. నాలుగడుగులేస్తే ఆయాసం. ఫస్ట్ ఫ్లోర్ వరకూ పర్లేదుగానీ తర్వాత ఫ్లోరైతే ఇంక మెట్లెక్కలేక ఆయాసపడ్తున్నాను,” అంటా నవ్వేరు.

“మన ఆఫీస్ ఫస్ట్ ఫ్లోర్లోనేలేండి. మీరేం ఇబ్బంది పడకుండా చూసుకుంటాంగానీ, మరెప్పుడు మాట్లాడు కుందాం కథ గురించీ?” అన్నారు సత్యంగారు.

“ఇప్పుడేగదా చెప్పారు! ఒక రెండ్రోజులాగండి,” అన్నాకా బయల్దేరిన మేం ఆఫీసుకొచ్చి మెట్లెక్కుతుంటే ఎదురొచ్చిన మేనేజరు పొట్టి సత్యం, “తనికెళ్ల భరణి గారు ఫోన్ చేసేరు,” అన్నాడు.

స్క్రిప్ట్ ఒక వెర్షన్ వినిపించిన ఆ భరణిగారికి ఇంకా నాకు కావల్సిన మార్పులేంటో చెప్తూ ఒన్ లైన్ ఆర్డర్ కాపీ ఇమ్మన్నాను. ఈలోగా వచ్చేసిన హరితో చాలా సందడి చేస్తా ఆ భరణి మాట్లాడ్తుంటే, “మరైతే లొకేషన్స్ చూడ్డానికెప్పుడెళ్దాం?” అన్నాను.

*

ఆ రాత్రెప్పుడో మేమెక్కిన కారు రాణిపేట దాటి చిత్తూరు వచ్చేటప్పటికి తెల్లవారింది. ఆ వూళ్లో నాకిష్ట మైన వల్లీ భవన్లో సాంబార్ ఇడ్లీ తిని బయల్దేరేక మరి నోరు విప్పిన హరి, “మన సుంకర మధు, మండవ గోపాలకృష్ణగారూ కల్సి చేస్తున్న సినిమా గురించి నీకు తెల్సుగదా?” అన్నాడు.

“తెల్సు. వేనిషింగ్ యాక్ట్ సినిమాని ఎడాప్ట్ చేస్తన్నారంట గదా?” అన్నాను.

“అవును,” అన్న హరి, “డైరెక్షన్ నువ్వు చేస్తే బాగుంటది వంశీ,” అన్నాడు.

“నాకిక్కడ పనుందిగదా నువ్వు కానిచ్చెయ్ హరీ,” అన్నాను.

పలమనీరూ, పుంగనూరూ, మదనపల్లీ దాటు కుంటా పోతున్న కారు ఆ హార్స్‌లీ హిల్స్ కొండెక్కడానికి ఆ కార్లమడుగు దగ్గర పది రూపాయిలు కట్టి టోకెన్ తీసుకుని పైకెక్కేటప్పటికి మధ్యాహ్నమయింది. అక్కడ తీసుకున్న కాటేజ్‌లో వాచ్‌మాన్‌ని వంట చెయ్యమని చెప్పి ఆ కొండలమీద కలతిరగడం మొదలెట్టాం.

అలా ఆవేళంతా ఆ చుట్టుపక్కల కూడా తిరిగాక వెనక్కి తిరిగివస్తుంటే, అంగల్లు దాటేకా కనిపించిన ఆ రిషివేలీ ఎంట్రీ చూస్తున్న నాకు, వెనకటికి జరిగిన సంగతొకటి గుర్తుకొస్తుంది.

ఎప్పుడూ తన రాజ్‌దూత్ మోటార్‌సైకిల్ మీద తిరిగే వజీర్ రహమాన్‌గారు "సాయంత్రం దియొసాఫికల్ సొసైటీకొస్తావా?" అన్నారు.

"అక్కడేముందండీ?" అన్నాను.

"జె.కె. స్పీచ్," అన్నారు.

"ఆయనెవరూ?" అన్నాను.

"జిడ్డు కృష్ణమూర్తి,"

నవ్వేసిన నేను, "ఆయనెవరో నాకు తెలీనప్పుడు ఆ చెప్పేది నాకేం అర్థమవుద్దీ," అన్నానో లేదో బర్ మంటూ లాగించేసినాయన బండి ఆ ఫాతిమా కాన్వెంట్ దాటేసింది.

ఆ తర్వాతెప్పటికో ఆ జిడ్డు కృష్ణమూర్తి ఎవరో తెల్సిందిగానీ, అప్పటికాయన లేరు. ఆనాడు రహమాన్‌గారు వెళదామని పిల్చిందే ఆ జె.కె. ఆఖరి ఉపన్యాసం. తర్వాత అమెరికా తిరిగెళ్లిపోయినా కృష్ణమూర్తిగారు క్యాన్సర్‌తో చనిపోయేరంట.

"ఏంటీ ఆలోచిస్తున్నావ్?" అన్నాడు హరి.

"ఆ జిడ్డు కృష్ణమూర్తిగారు ఇండియా వచ్చినప్పుడు ఉండేది ఈ రిషివేలీలోనే గదా?... ఆయనకి సంబంధించిన ఒక ఫ్లాష్‌బ్యాక్‌లే," అన్నాను.

తిరుపతొచ్చిన మేం ఆ చుట్టుపక్కలంతా కల తిరిగేకా మరింక మద్రాసు బయల్దేరేం.

"నువ్వు తియ్యబోయే కథేంటో నాకు తెలీదు. మనం చూసిన రెండింట్లో ఏది బెటర్‌గా వుంది నీకూ?" అన్నాడు హరి.

"మేం తిరగరాసుకున్న ఆ మలయాళం కథకి తిరపతే బెటర్ లొకేషన్ అని ఫీలవుతున్నాను," అన్నాను.

ఆలోచించిన హరి, "పోలీస్ రిపోర్ట్‌కైతే ఆ హార్స్‌లీ హిల్స్ బెటరని ఫీలవుతున్నాను," అన్నాడు.

"పోలీస్ రిపోర్ట్ ఏంటీ?"

"సినిమాకి పెట్టిన పేరులే... మరి నువ్వా మలయాళం రీమేక్‌కి పెట్టిన పేరేంటీ?" అని అతనగితే చెప్పేను...

"చెట్టు కింద ప్లీడర్."

*

"ఈసారి కథేంటీ?" కంపోజింగ్ రూమ్‌లో హార్మోనియం పెట్టె ముందు కూర్చున్న ఇళయరాజా అడిగేరు.

నవ్విన నేను, "కళ్యాణం నాకిచ్చింది చాలా తక్కువ టైము. ఇప్పుడు కథ చెపుతా కూర్చుంటే మధ్యాహ్నందాకా దానికే సరిపోద్ది," అన్నాను.

"మరైతే సిట్యువేషన్ చెప్పు," అన్నారు.

"ముందో డ్యూయెట్టు... స్వీట్ మెలోడీ."

రెండు మూడు ట్యూన్లు చేసేకా, అప్పుడు ఆలాపన రీరికార్డింగ్ టైములో చేసిన ఆ మెలోడీ బిట్ గుర్తుకొచ్చింది.

అల్లిబిల్లి కలలా రానా
అల్లుకున్న కలలా రానా
కమ్ముకున్న కలలా రానా
కన్య కన్న కలలా రానా...

అంటూ అర్జంటుగా అనేసుకున్న పల్లవి ఆయనకి చెపితే ఒక కాయితం మీద తమిళంలో రాసుకుని పాడినాయన, "ట్యూన్ లెంగ్త్‌కి కరెక్ట్‌గా సరిపోయిందే!" అన్నారు.

"మరైతే చరణం చేసెయ్యండి," అన్నాను.

చేసిం తర్వాత, "ఇంకో సిట్యుయేషనేంటీ?" అన్నారు.

"విలన్ తాలూకోళ్లు కొట్టిన దెబ్బలకి హాస్పిటల్లో పడిపోయున్న పిరికి హీరో బాలరాజుకి ధైర్యం చెపుతా ఆ హీరోయిన్ కృష్ణకుమారి పాడే సోలో.

ఒక ట్యూన్ చేస్తే విన్న నాకు, 'అసలిలాంటి సందర్భం పాటకు అనుకోకూడదు నేను,' అనుకుంటా ఓ.కే. చేసుకున్నాను దాన్ని.

"తర్వాత?"

"పర్లాంగుకోసారి ఆగిపోయే ఎర్ర రంగు డొక్కు కారు ఒకటుంది బాలరాజుకి. చాలా ముఖ్యమైన పని మీద భగవంతాన్ని కలవడానికి మదనపల్లి బయల్దేరితే దార్లో దారుణంగా ఆగిపోయింది కారు. 'రిపేరేంటో?'

అనుకుంటా దాన్నే చూస్తున్నాడా బాలరాజు. అతని పక్కనే కూర్చున్న హీరోయిన్ కృష్ణకుమారి, 'రేపేరవ్వక పోతే ఇప్పుడు దీన్నేం చెయ్యాలీ?' అనుకుంటుండగా, 'పాత సామాన్లు కొంటాం' అంటా పెద్ద గంప నెత్తిమీద పెట్టుకు దిగిపోయాడా కాకీ నిక్కరోడు. వాడితో గొడవ పడ్డాకా పాట," అన్నాను.

"మంచి కామెడీ సీక్వెన్సు," అంటా హార్మోనియం మెట్ల మీద వేళ్లు పెట్టబోతుంటే, "దీనికి తమిళ్‌లో మీరు చేసిన 'చిన్నమానీ కుయిలే' అంటా మొదలయ్యే బాలూగారు పాడిన సాంగ్ వాడుకుంటాను," అన్నాను.

"సరే... తర్వాత?" అన్నారు.

"వాళ్ల ఊహలకి గోడలూ, సీలింగూ ఉండవు. చెట్ల కొమ్మలకి వేలాడ్తుంటాయి తిరిగే ఫ్యాన్లు. లైట్లు కూడా ఆ కొమ్మల పువ్వుల్లా వెలుగుతుంటాయి. రైలు పట్టాల పక్కనే అద్దాలు లేని బాత్‌రూమ్ కిటికీలు... డ్యూయెట్టు," అంటా ఆగేను.

"ఇమాజినేషన్లో ఎక్కడికైనా వెళ్లిపోవచ్చు. ఇదీ బాగుంది," అంటా భూపాలరాగం టచ్‌తో ట్యూన్ చేస్తున్నారు. టచ్ అని ఎందుకన్నానంటే ఆ రాగంలో లేని మధ్యమం ఈ స్వరంలో ఉంది.

వింటున్న నేను, 'హీరో హీరోయిన్లు సూర్యోదయంతో నిద్రలేవడంతో పాట మొదలెడదాం. ఎందుకంటే ఎర్లీ మార్నింగ్ రాగా టచ్ ఉన్న పాట కదా,' అనుకుంటుండగా ట్యూన్ పూర్తి చేసినాయన, "తర్వాత?" అన్నారు.

"తర్వాతింకేం లేదు. కళ్యాణం నాకిచ్చిన టైమయిపోయింది. ఇప్పటికే మూడుసార్లు చూసేడు కిటికీలోంచి," అంటా లేచేను.

*

మద్రాసులో మేం అద్దెకుంటున్న ఆ మురళీ స్ట్రీట్ డాబా మీద ఆ తోట యాదు వేసిన ఉడెన్ కాటేజ్ లోపల పరుపుల మీద కూర్చున్న నా చుట్టూ ఉన్న పుస్తకాలు, వీడియో, ఆడియో క్యాసెట్లు. ఆవేళ సాయంత్రం వాటినే చూస్తున్న నాకు, 'ఏదో షోకి ఇలా డెకరేట్ చేసేరుగానీ ఎప్పుడూ ఒక పుస్తకం పట్టుకుని చదవడం చూడలేదు నేను,' అని స్టిల్స్ సత్యం తమ్ముడు రాజేంద్రప్రసాద్ అన్న మాటలు గుర్తుకొస్తున్నాయి. బానే అన్నాడేమో ఆ ప్రసాదు. నిజానికి వీటిలో ఎన్ని పుస్తకాలు చదివేనూ? ఎన్ని సినిమాలు చూసేను? అనుకుంటూండగా ఆ వెదురు తడికెల డైమండ్ కిటికీ లోంచి చల్లగా వీస్తున్న ఆ గాలిని ఎంజాయ్ చేస్తా ఇంకా ఏంటేంటో అనుకుంటున్న నేను కాటేజ్ చెక్క గుమ్మం దగ్గర అలికిడైతే తలతిప్పి చూసేను.

సన్నగా వున్న అతను సన్నటి కురసచేతుల చొక్కా ప్యాంటూ వేసుకున్నాడు. ముఖం ప్లెజంట్‌గా వుంది, చేతిలో ఆడియో క్యాసెట్టుంది.

"నమస్కారమండీ."

"ఎవరండీ?"

తన గురించి పొడిపొడిగా చెప్పినాయన, "ఈ క్యాసెట్లో నేను చేసిన ట్యూన్లున్నాయి సార్. మీరేవన్నా మ్యూజిక్ డైరెక్టర్ ఛాన్స్ ఇస్తారేమో అని వచ్చాను..." అంటా క్యాసెట్టు అక్కడున్న బల్లమీద పెట్టి వెళ్లిపోతుంటే, "మీ పేరు చెప్పలేదు," అన్నాను.

ఆగి తల వెనక్కి తిప్పిన తను తన పేరు చెప్పేడు...

"కీరవాణి,"

*కలికి నీలాల కన్నులలోన - కలల గోదారి వెన్నెల్లోన*

*కురిసె సింగారి చిన్నెల్లోన - మెరిసె కళలార బోసెనమ్మ కొమ్మా*

*నీలి నయనాల మధుశాలలోన*

*మేలి స్వప్నాలు నిదురించగా*

*ఈ పాల చెక్కిళ్ల అరవిరిసిన అరుణిమలివి.*

మహర్షి సినిమాలో పాట రాసిన ఆ వెన్నెలకంటి రాజేశ్వరప్రసాద్‌గారు నా దగ్గరకొచ్చి, పరుపుమీద పడున్న నా ప్యాడ్‌మీద ఈ పల్లవి రాసేసి మెట్లు దిగెళ్లిపోయేరు.

ఆ తర్వాత వాహిని స్టూడియో 'ఎ' థియేటర్లో పాడటానికెళ్తా నన్ను చూసి కారాపిన బాలూగారు, "ఇదిగో వంశీ! బ్యాంక్‌లో చేస్తున్న జాబ్‌కి లాంగ్ లీవ్ పెట్టుకుని ఇక్కడ తిరుగుతున్నాడా వెన్నెలకంటి. ఆమధ్య చెపితే మహర్షి సినిమాలో 'మాటరాని మౌనమిది' అన్న మంచి పాట ఇచ్చేవు. అలాంటివి ఇంకో రెండు ఇచ్చేవనుకో నిలబడిపోతాడు... నీకు తెల్సు మేటర్ లేని మనిషిని నేను రికమెండ్ చెయ్యనని," అనేసి కారెక్కెళ్లిపోయేరు.

నిజమే! ఇన్నేళ్ల పరిచయంలో బాలూగారు మొదటిసారి రికమెండ్ చేసిన మనిషతను. వేటూరి గార్ని చాలా ప్రేమించే బాలూగారు, 'అతనంతటి వాడయ్యా ఇతనూ,' అంటా ఆ మధ్యెప్పుడో అన్న మాటలు కూడా గుర్తుకు రాడంతో ఆ వెన్నెలకంటిని పిల్చి ట్యూనిచ్చి రాయమంటే కాస్త టైము తీసుకుంటాను అంటా వెళ్లిపోయేడు.

అలా వెళ్లినాయన పల్లవికి నాలుగు ఆల్టర్నేటివ్స్ రాసి పట్టుకొచ్చి, "మీరు రాసిన... అల్లి బిల్లి కలలా రానా... పల్లవి కూడా బాగుంది దాన్ని కూడా వాడొచ్చు," అన్నారు.

"మనకి కావల్సింది ఒక పల్లవే గదా?" అన్నాను.

"అయితే ఒక పని చేద్దాం. ఇప్పుడు పాడ్డానికి బాలూగారు వస్తున్నారు గదా?... మీరిది రాసినట్టు చెప్పకుండా అయిదు పల్లవులూ ఆయనకిచ్చేసి నచ్చింది పాడమందాం," అన్నారు.

"అయితే... నేను రాసినట్టు ముందు చెప్పొద్దాయనకి," అన్నాను.

'సరే' అనుకున్న కాసేపటికి థియేటర్లోకొచ్చినా ఎస్పీ బాలసుబ్రమణ్యంగారికి ట్యూనూ, పాట లిరిక్సూ ఇచ్చేం.

రెండు మూడుసార్లు చదివినాయన నేను రాసిన, 'అల్లి బిల్లి కలలా రానా, అల్లుకున్న కలలా రానా...' పల్లవి సెలక్ట్ చేసుకుంటే ఆఖరి లైన్ మార్చాడా వెన్నెలకంటిగారు.



ఆ పాటయ్యేకా బ్యాక్‌గ్రౌండ్స్ మొత్తం మార్చేసిన ఆ తమిళపాట సాహిత్యం చదివిన బాలుగారితో, "ఫస్ట్ లైన్ బాగోలేదు. నా సిట్యుయేషనిది. మీరేవన్నా చెప్పండి," అన్నాను.

క్షణం కళ్లు మూసుకుని, 'చల్తీ కా నామ్ గాడీ, చలాకీ వన్నె లేడీ...' అంటా ఆ డొక్కు కార్ని వర్ణిస్తూ మొదలెట్టిన లైను బాలూగారంటే ఇది బాగుందన్నాను.

ఆయన పాడ్తుంటే కన్సోల్‌రూమ్‌లో కూర్చుని వింటున్న నాకు తియ్యబోతున్న పాటంతా ఆ చీకటి థియేటర్లోకొచ్చేసి కనబడింది.

ఆ మర్నాడు ఇంకో పాట పాడ్డానికి రాబోతున్నారా బాలూగారు. ఇళయరాజాగారు చేసిన ఆ మాయా మాళవగౌడలో ట్యూన్‌కి, 'చూస్తా చూస్తా నీ అంతు చూస్తా,' లాంటి లైన్స్ రాయాలి.

కానీ ఆ జొన్నవిత్తులగారు 'ఇదిగిది గిదిగో నా బాలరాణీ...' లాగేదో రాస్తే విన్న రాజాగారు, బాగుంది జిగి జిగి జిగిజా లాంటి సౌండ్‌తో మొదలెడితే ఇంకా బాగుంటుందన్నారు.

ఆ రైటరుగారి దగ్గరకెళ్లి. "ఆ లైన్ ఉంచేసి కంటిన్యూషన్ రాయండి." అన్నాను.

"జిగి జిగి జిగిజా జాగేల వనజా రావేల నా రోజా," అంటా మొదలెట్టి పూర్తిచేస్తే నిజంగా బాగుందది.

అలాగీసారి పాటల సందడి పూర్తయ్యాకా వింటుంటే ఇంతకుముందులాగే ఈ సినిమా పాటలు కూడా బాగున్నాయనిపించింది.

"ఆ తోట యాదు వద్దు. ఈసారికి మారుద్దాం," అన్న సత్యంగారు పేకేటి రంగాగార్ని ఆర్ట్ డైరెక్టర్‌గా పెట్టేరీసారి.

నవ్వుతా నా దగ్గరకొచ్చిన రంగాతో, "సినిమాలో వాడ్డానికి సైకిల్ ఊచల చక్రాలుండే ఆస్టిన్ లాంటి పాత డొక్కు కారు కావాలి," అన్నాను.

కళ్లు మూసుకున్న రంగా, "భీమ్‌సింగ్‌గారి సెకండ్ వైఫ్ సుకుమారి తెల్సుగదా, మలయాళం సినిమాల్లో తల్లి క్యారెక్టర్లు చేస్తుంటారు," అన్నాడు.

"నేనడిగింది తల్లి వేషం గురించి కాదు, పాత కారు గురించి," అన్నాను.

"కంగారుపడకుండా కొంచెం వినండి... ఆ సుకుమారిగారి అబ్బాయి, సినిమావాళ్లకి ఏంటిక్స్ అద్దెకిస్తాడు. ఇప్పుడు మీరడిగిన పాత కారు ఆయన దగ్గరుంది. తీసుకొచ్చి చూపిస్తాను. నచ్చితే ప్రొడ్యూసర్ చంటిగార్ని తీసుకెళ్లి మాట్లాడతాను," అన్నారు.

తీసుకొచ్చినా కారు చూసిన నేను, "రంగేదన్నా పర్లేదు. వోక్స్ వేగన్ కారు కావాలి నాకు," అన్నాను.

"చాలామంది దగ్గరున్నాయిగానీ వాళ్లివ్వటం లేదు," అంటా వెళ్లిన రంగా, "చెప్పానుగదండీ," అంటా వచ్చేడు రెండు రోజుల తర్వాత.

తిరుపతిదాటాక పీలేరు వైపెళ్లే రోడ్డుమీద షూటింగ్. డ్యాన్స్ మాస్టర్‌గా పెట్టుకున్న ఆ శివశంకర్ని పిల్చి పాట సీక్వెన్సు చెప్పి ఆడా మగా డ్యాన్సర్లు కావాలన్నాను. ఆ కిన్నెరకి గెటప్ వేసి తీసుకొచ్చిన మేకప్ కుమార్ ఈ అమ్మాయికి విగ్గు పెడితే చాలా బాగుంటుందన్నాడు.

"ఈ పాటకేనా సినిమా మొత్తానికంటావా?" అన్నాను.

"పిక్చరంతా."

"వెళ్లి సత్యంగారితో మాటాడు," అని పంపితే కాసేపయ్యాకా తిరిగొచ్చినా కుమార్, "బడ్జెట్టు ప్రాబ్లమ్ అంటున్నారాయన," అన్నాడు. ఈలోగా ఆ పరమ పొడుగాటి ఆనంద్‌మోహన్‌కు గోధుమరంగు సూటూ బూటూ, ఫెల్టు పెట్టి అలెక్స్ గెటప్‌లో తీసుకొచ్చాడా కాస్ట్యూమర్ వీరబాబు.

ఎర్ర రంగు చాలాచోట్ల కొట్టుకుపోయున్న ఆ ఫోర్డ్ ఎ 1929 నాటి కారుని నడుపుకుంటా తీసుకొస్తే పాట మొదలైందా తిరుపతి శివార్లో.

రోడ్డు పక్కనున్న ఆ మెకానిక్ షెడ్లో ఆయిలు మరకల బట్టలేసుకున్న కారు మెకానిక్కులు సామాన్లని సుత్తుల్తో కొడతా, వెల్డింగులూ, లేత్ మిషన్ పన్లూ చేస్తా వుంటే వాళ్ల మధ్యకి తీసుకొచ్చిన ఈ డొక్కు కార్ని ఏ పార్ట్ కా పార్ట్ లూడదీసిపారేస్తుంటారు.

అది చూసినా లాయర్ బాలరాజు నెత్తీనోరూ బాదుకుంటా, తన కారు గొప్పదనం గురించి మొత్తుకుంటా పాటందుకున్నాడుగానీ ఎవ్వరూ ఆడిమొఖం చూడ్డంలేదు. ఈలోగా తన ఒంటి మీదేసుకున్న ఆ పసుపురంగు కోటు తీసి పారేసినా పామర్తి కృష్ణకుమారి వాళ్ల మధ్యలోకి దూసుకుంటా వచ్చేసి ఆడతా పాడ్డం మొదలెట్టింది. లేత తొడలు బాగా కనపడేలాగ నిక్కరూ, స్లీవ్‌లెస్ బనీనూ వేసుకున్నా పిల్ల ఆడతా పాడ్తుంటే చూస్తున్న మాసిన కాకీ బట్టలోళ్లకి మెంట లొచ్చేయడంతో రయ్యిమంటూ రంగంలోకి దూకేసి ఓపక్కనించా పిల్లతో ఆడతా పాడతానే రెడీ చేసిచ్చేసేరు కారుని.

పక్కనే ఉన్న కృష్ణకుమారి ఎంత అల్లరి చేస్తున్నా పట్టించుకోకుండా దర్జాగా కారు నడిపేస్తున్నాడా లాయర్ బాలరాజు. అది ఓపెన్ టాప్ కారవ్వడంతో



వెనక సీటుపైన కూర్చున్న ఆ పొడుగాటి అలెక్స్ అనంత విశ్వాన్ని చూస్తూ ఆనందిస్తున్నాడు.

అలా జాయ్‌జాయ్‌గా, హాయ్‌హాయ్‌గా వెళ్తున్నాళ్ల ఫోర్డు కారు మళ్లీ ఆగిపోయింది.

అయితే, ఈసారి రిపేరొచ్చి కాదు.

మొత్తమంతా తవ్వేసి రోడ్డేస్తున్నారు.

రోడ్డు కూలీలు కట్టుకున్నట్టు మాసిన ముతక రంగు చీరలు మోకాళ్లదాకా ఎగ్గట్టి కట్టుకున్న ఆడ డ్యాన్సర్లు, మ్యూజిక్ సింక్‌లో ఆ రోడ్డు రోలర్ వీల్స్‌ని నీళ్లు కొట్టి తడుపుతున్నారు. అదే మ్యూజిక్ సింక్‌లో తారు కల్సిన మిషన్‌లో నల్ల కంకర్రాళ్లని గమేళాల్లో కెత్తుకుని రోడ్డుమీద పరుస్తున్నారు మగ డ్యాన్సర్లు. వాళ్ల నించి చూపు ఇంకో పక్కకి తిప్పితే కాళ్లకి బరకం గుడ్డలు కట్టేసుకుని కూలోళ్ల గెటప్పుల్లో వున్న ఆ ఆడామగా డ్యాన్సర్లు మ్యూజిక్ సింక్‌లో వేసినా కొత్త రోడ్డుని అణగదొక్కుతున్నారు.

అలా రోడ్డు చదును చెయ్యడం అయ్యేకా ఆ కూలోళ్లు ఊపుతున్న పచ్చ జెండాలు చూసి మరి బయల్దేరేరు.

అలా మూడురోజులపాటు ఏకబిగిన జరిగినా చల్తీకా నామ్ గాడీ... పాట షూట్ ఆ వేళ సాయంత్రంతో అయిపోయింది.

మేం స్టే చేసినా హోటలుకెళ్తుంటే ఒకటే హోరు గాలి. అక్కడ అరకులాక్కాదు. ఈ తిరుపతి కొండల వరస ఇంకోలాగుంది. ఏమో మొత్తానికి బాగుంది. పాపికొండలవతల గోదాట్లో కుటుంబమంతా కొట్టుకు పోతుంటే చూస్తూ పడి పడేడ్చాక ఇప్పటికీ అదే మూడ్‌లో ఉన్నట్టున్నా షాట్ రెడీ అన్న వెంటనే చాలా హుషారుగా రంగం లోకి దూకి ఆడేస్తున్న ఆ కిన్నెర గుర్తు కొస్తుంది.

అయితే ఒరిజినల్‌గా అంత హుషారైన ఆ కిన్నెర ఇలాగవడానికి కారణమేవయ్యుంటుంది? అసలు కొస్తే రెండు సినిమాలు తేడాగా ఆడిం తర్వాత చేస్తున్న నేను ఒబ్బిడిగా ఈ సినిమా తీసుకోక ఎందుకొచ్చిన గోల నాకూ?

మేం స్టే చేసిన ఆ ఊర్వశీ లాడ్జిలోకొచ్చాగింది కారు.

*ఐపోలేదింకా...*

జ్ఞాపకాలు

✲ ఎ. జగన్నాథశర్మ

# ఆనందబాష్పం - వేసవి వర్షం

పది, పన్నెండేళ్లలోపు పిల్లలకి వేసవి అంటేనే ఇష్టం. స్కూళ్లకు సెలవులిస్తారు. ఊళ్లనుంచి బంధువులూ, స్నేహితులొస్తారు. ఎంచక్కా వాళ్లతో ఆడుకోవచ్చు. ఎంతసేపు ఆడుకున్నా పెద్దలప్పుడు పిలవరు. కేకలు వేయరు.

ఆ వయసులో నాకూ వేసవి అంటేనే ఇష్టంగా ఉండేది. చల్దివణ్ణం తినడం ఆలస్యం, ఆడుకునేందుకు పరుగుదీసేవాణ్ణి. పాడుబడిన కుప్పిలివారి మేడలో దొంగా:పోలీసూ, ఒంటికాలూ, కబడ్డీ ఆడేవాణ్ణి. అయిదు అంతస్తుల మేడది. పాతికపైనే పెద్ద పెద్ద హాళ్లూ, గదులూ ఉండేవందులో. సున్నం పోయిన గోడలూ, ఊడొచ్చిన కిటికీలూ, తలుపుల్లేని గదులూ... భూత్ బంగ్లాలా ఉండేది మేడ. అయినా పిల్లలు భయపడేదిలేదు. పైగా చల్లగా ఉండేదేమో! చీకటిపడినా అక్కడే తచ్చాడేవాళ్లం.

ఓ ఏడాది వేసవి దారుణమనిపించింది. పిల్లలు కూడా వేసవి అంటే భయపడే స్థితి వచ్చింది. చెట్లెండిపోయాయి. చెరువులెండిపోయాయి. నూతులెండిపోయాయి. నీడలెండిపోయాయి. వేడిని భరించలేకపోయాం. తాతయ్య (మహావిద్య తాతగారు)ను అడిగాను.

"వర్షం ఎప్పుడు వస్తుంది తాతయ్యా?"

"వర్షం కావాలా నాన్నా?"

"కావాలి తాతయ్యా."

"అయితే ప్రార్థనచెయ్యి," చెప్పాడు తాతయ్య.

"ఏం చెయ్యాలి?" అడిగాను.

"వానదేవుడా! వానదేవుడా! మమ్మల్ని కరుణించు, కిందికి రా," అని నూట ఎనిమిదిసార్లు జపించు. వస్తాడు," అన్నాడు తాతయ్య.

చెప్పినట్టుగానే నూట ఎనిమిదిసార్లు జపించాను. అందుకు తాతయ్యే సాక్ష్యం.

అయినా వర్షం రాలేదు. ఆసరికి మధ్యాహ్నం మూడు గంటలయింది. ఎండ నిప్పులు చెరుగుతున్నది.

"ఇంకా వానదేవుడు రాలేదేం?" అడిగాను తాతయ్యని.

"వస్తాడు. వేడివేడి పరమాన్నం భక్తులు బోడికొండ మీద పోశారుగా! దేవుడు తింటున్నాడు. తిన్న తర్వాత చూస్కో! తట్టుకోలేవు. చినుకుగా వస్తాడు. చెరువవుతాడు. చిందులేస్తాడు. నేలమీద చూడు! నూతిలో చూడు! ఎక్కడ చూసినా నీరే! ఎక్కడ చూసినా ఏరే," అన్నాడు తాతయ్య. ముక్కెగబీల్చి, వాసనేదో పసిగట్టాడు.

ఆ మాటలే చాలు! వర్షం కురిసినట్టయింది. ఆనందించాను. నేను ఆనందిస్తున్న క్షణంలోనే గంఢ్రగొడ్డలి భుజాన్నవేసుకుని బయల్దేరాడు తాతయ్య.

"ఎక్కడకి తాతయ్యా?" అడిగాను.

"వర్షం చూద్దూగాని, రా."

'ఇక్కడే చూద్దాం."

"ఇక్కడేం చూస్తావు? ఈ ఇరుకిరు ఇంట్లోనూ, ఈ వంకరటింకర రోడ్లలోనూ. వర్షాన్ని చూడాలంటే... కొండలమీద చూడాలి. కోనల్లో చూడాలి. మైదానాల్లో

చూడాలి. మట్టిలో చూడాలి. రా...'' అన్నాడు తాతయ్య. నన్ను తోడుకుని ముందుకు నడిచాడు. ఇద్దరం బోడికొండకు చేరుకున్నాం.

బోడికొండమీద వేడివేడి పరమాన్నం చారికలు కట్టి ఉంది. ఎండలో మెరుస్తున్నదది. ఆ మెరుపును కళ్లు తట్టుకోలేకపోతున్నాయి. చెట్టునీడకు చేర్చాడు తాతయ్య. నీడలో నన్ను కూర్చోబెట్టాడు. తానూ మఠం వేసుకుని కూర్చున్నాడు. కళ్లు మూసుకున్నాడు.

*ఓం జలబింబాయ విద్మహే!*
*నీల పురుషాయ ధీమహి!*
*తన్నో వరుణః ప్రచోదయాత్!*

అంటూ వరుణగాయత్రిని పెద్ద గొంతులో నూట ఎనిమిదిసార్లు జపించాడు. ఆ గొంతుకి చెట్లూ చేమలూ జలదరించాయి. కొండాకోనా కదిలాయి. ఎండావానా ఒక్కటైనట్టుగా ఆకాశాన్ని మబ్బులు చుట్టుముట్టాయి. వెలుగును మింగేశాయి. చీకటి పొడచూపిందప్పుడు.

కళ్లు విప్పి చూశాడు తాతయ్య. లేచి నిల్చున్నాడు. గొడ్డలి అందుకున్నాడు. ఆకాశానికేసి చూస్తూ... మబ్బును చీలుస్తున్నట్టుగా శూన్యాన్ని గొడ్డలితో చీల్చాడు. అంతే! సన్నగా చినుకుపడ్డది. మొదటి చినుకు తాతయ్య అరచేతిలో పడ్డది. చేతిలో పడ్డ చినుకును కళ్లకద్దుకున్నాడు తాతయ్య. నోట వేసుకున్నాడు. ఆ తర్వాత పుంజుకున్న వర్షంలో నాతో సహా నిల్చున్నాడు. పడుతున్న వర్షాన్ని చూపించేందుకేమో! మెరుపులు మెరిశాయి. ఆ మెరుపుల్లో వర్షం తెరలుతెరలుగా పొరలుపొరలుగా కురిసింది. వాన వరదయింది. కాలువలు గట్టింది. జలపాతమయింది. బోడికొండ మీది నుంచి ధారలు ధారలుగా కిందికి దిగింది వర్షం. నేను చప్పట్లు చరిచి ఆనందిస్తుంటే... తాతయ్య గొడ్డలి భుజాన్న వేసుకుని, గెంతాడు. వర్షాన్ని వర్షంలా చూసేందుకు బాల్కనీలు



కాదు, బయలు ప్రదేశాలు కావాలి. అప్పుడు ఉంటుంది మజా అనుకున్నాను. పిడుగుపడింది ఎక్కడో! చెట్టు కూలింది ఇంకెక్కడో! తాతయ్య భయపడలేదు. తాతయ్య తోడుండడంతో నేనూ భయపడలేదు. ఇద్దరం గంటపైబడే వర్షంలో తడిశాం. నీరోడిపోయాం.

“ఇంటికి వెళ్లామా?'' అడిగాడు తాతయ్య.

“వెళ్దాంగాని, వర్షం ఆగకూడదు. కురుస్తూనే ఉండాలి,'' అన్నాను.

“నీకెంతసేపు కావాలంటే అంతసేపూ దేవుడు వాన కురిపిస్తూనే ఉంటాడు.''

“చలికి వెచ్చగా దుప్పటి కప్పుకుని, రాత్రి పడుకునేంతవరకూ వాన కురవాలి.''

“కురుస్తుంది, పద,'' అన్నాడు తాతయ్య. ఇంటికి తీసుకుని వచ్చాడు.

అమ్మ వేడివేడిగా పకోడీ చేసిపెట్టింది. వేసవిలో, వర్షం కురిసిన సాయంత్రం పకోడీ తినడం నాన్నకి సరదా!

రాత్రి అయింది. వర్షం కురుస్తూనే ఉంది. భోజనాలయ్యాయి. వర్షం కురుస్తూనే ఉంది. నిద్రొస్తూంది. వర్షం కురుస్తూనే ఉంది. నిద్రపోయాను. నిద్రలో... కలలో ఇంద్రధనుస్సును చూశాను. ఆనందంగా కళ్లు చెమర్చాయి. చల్లబడ్డాను. పిల్లలకి వేసవే కాదు, వేసవి వర్షాలన్నా ఇష్టమే మరి!! ❀

# అల్లూరికి అర్ధ శతాబ్దం

**అల్లూరి సీతారామరాజు**

*తొలి సినిమా స్కోప్ ఈస్ట్మన్ కలర్ చిత్రం*

*రూ. రెండు కోట్లు వసూలు చేసిన తొలి తెలుగు చిత్రం*

*జాతీయ అవార్డు తెచ్చుకున్న తొలి తెలుగు పాట ' తెలుగు వీర లేవరా...!'*

*ఉత్తమ చిత్రంగా నంది పురస్కారం*



'మా మన్యం దొర సీతారామరాజు వచ్చాడు'.... ప్రజల్లో సంబరం. దొరకు పాదాభి వందనం చేశారు. కానీ... అతను నిజమైన దొర కాదు. మన్యం దొర అల్లూరి సీతారామరాజు గెటప్ వేసుకున్న నటుడు. అప్పటికి నిజమైన అల్లూరి సీతారామరాజుని చూసిన కొందరు వృద్ధులు లొకేషన్‌లో ఆ గెటప్‌లో ఉన్న నటుడికి పాదాభివందనం చేశారు.

వెండితెరపై సీతారామరాజుగా కనిపించక ముందే అలా షూటింగ్ లొకేషన్‌లో ప్రజల చేత 'భేష్' అనిపించుకున్నారు కృష్ణ. అల్లూరి సీతారామరాజు గెటప్ అంటే కృష్ణ తప్ప వేరే ఏ నటుడికి నప్పదు అనేంతగా ఆ పాత్రలో ఒదిగిపోయారు సూపర్ స్టార్. 1974 మే 1న విడుదలైన 'అల్లూరి సీతారామరాజు' ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ చిత్రం యాభై ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కొన్ని విశేషాలు తెలుసుకుందాం...

ఎన్టీఆర్ హీరోగా నటించిన అగ్గిరాముడు సినిమా 1954 ఆగస్టు 5న విడుదలైంది. బుర్రిపాలెంకు చెందిన కృష్ణ తెనాలిలో ఆ సినిమా చూశారు. అందులో అల్లూరి గురించి బుర్రకథ గా చెప్పే సీన్ కృష్ణను ఆకట్టుకుంది. ఆ తర్వాత ఎన్టీఆర్ నటించిన జై సింహ ని కూడా చూశారు కృష్ణ. ఆ సినిమా పాటల పుస్తకం చివరి పేజీలో ఎన్టీఆర్ తర్వాతి చిత్రం అల్లూరి సీతారామరాజు అనే

ప్రకటనతోపాటు అల్లూరి గెటప్‌తో స్కెచ్‌లో గీసిన ఎన్టీఆర్ బొమ్మ ఉంది.

ఆ సినిమా కోసం కృష్ణ ఎదురుచూశారు. అయితే ఆ సినిమా ప్రారంభమైనా తర్వాత ఆగిపోయింది. పై చదువుల కోసం ఏలూరు వెళ్లిన కృష్ణకి నాటకాలపై ఆసక్తి కలిగింది. అది కాస్తా సినిమాలవైపు మళ్లడంతో చెన్నైకి చేరుకున్నారు. అప్పుడు ప్రజా నాట్యమండలి రాజారావు బృందం ప్రదర్శించిన అల్లూరి సీతా రామరాజు నాటకానికి మంత్రముగ్ధుడయ్యారు కృష్ణ. ఆ తర్వాత హీరో అయిన కృష్ణ అసాధ్యుడులో (1968) అంతర్నాటకంలో భాగంగా సీతారామరాజు వేషం వేశారు. ఆ వేషంలో చక్కగా ఉన్నారంటూ జనాలు కితాబిచ్చారు.

దీంతో తాను హీరోగా అల్లూరి చరిత్రతో సినిమా తీస్తే బాగుంటుందనుకున్నారు కృష్ణ. అయితే 1972 లో శోభన్‌బాబు హీరోగా సీతారామరాజు మూవీ నిర్మించనున్నట్లు డి. లక్ష్మీనారాయణ (డీఎల్) ప్రకటించారు. కానీ అనారోగ్యం వల్ల ఆ ప్రయత్నం విరమించుకున్నారాయన. కృష్ణ హీరోగా పెద్దలు మారాలి సినిమా తీశారు డీఎల్. ఆ చనువుతో సీతా రామరాజు కథని కృష్ణకి ఇచ్చి, ఆసక్తి ఉంటే సినిమా తీసుకోమన్నారు. అలా అల్లూరి సీతారామరాజు చేసే అవకాశం కృష్ణకి వచ్చింది.

### డేరింగ్ అండ్ డ్యాషింగ్ కృష్ణ

కృష్ణకు 'డేరింగ్ అండ్ డ్యాషింగ్' అని పేరు. అల్లూరి సీతారామరాజు కథలో వాణిజ్యపరమైన అంశాలు ఉండవని, పైగా హీరో చనిపోతాడని ఫైనాన్స్ ఇవ్వడానికి ఫైనాన్షియర్లు, పంపిణీ చేయ డానికి కూడా ఎవరూ సాహసించలేదు. 'ఇంత రిస్క్ అవసరమా... ఈ సినిమా వద్దు' అని శ్రేయోభి లాషులు కృష్ణకు చెప్పారు.

ఎన్టీఆర్ కూడా వద్దనే అన్నారు. అయినా తాను ఓ హీరోగా రూపొందిన దేవుడు చేసిన మనుషులు శత దినోత్సవంలో అల్లూరి సీతారామరాజు సినిమా తీస్తున్నానని, అది తన నూరో చిత్రంగా ఉంటుందని కృష్ణ ప్రకటించారు. 1973 డిసెంబరులో మద్రాస్ వాహినీ స్టూడియోలో షూటింగ్ ఆరంభమైంది. అల్లూరి సీతారామరాజు గెటప్‌లో ఉన్న కృష్ణపై ఫస్ట్ షాట్ తీశారు. సినిమా మొదలుపెట్టినప్పట్నుంచి అనేక ఇబ్బందులు.

చింతపల్లి అడవిలో షూటింగ్ కాబట్టి అక్కడ గెస్ట్ హౌస్‌లు లేకపోవడంతో యూనిట్‌లోని దాదాపు ఐదువందల మందికి ఒక కాలనీలా తాత్కాలిక బస ఏర్పాటుచేశారు. సముద్ర మట్టానికి నాలుగువేల అడుగుల ఎత్తులో కొండ ప్రాంతంలో షూటింగ్. భయంకరమైన చలి. దాదాపు 40 రోజుల పాటు షూటింగ్ చేశారు. దర్శకుడు రామచంద్రరావు అస్వస్థతకి గురి కావడం ఓ ఊహించని షాక్. ఆయన్ను చెన్నైకి తీసుకెళ్లి, మెరుగైన వైద్యం చేయించినా కోలుకోలేదు. ఫిబ్రవరి 14న తుది శ్వాస విడిచారు. మిగతా భాగాన్ని కృష్ణ తెరకెక్కించారు. యుద్ధ సన్నివేశాలను దర్శకుడు కేఎస్ఆర్ దాస్ రూపొందించారు. రామచంద్రరావు మీద గౌరవంతో దర్శకుడిగా ఆయన పేరే ఉంచేశారు కృష్ణ.

### సినిమా స్కోప్... ఈజీ కాదు

తెలుగులో పూర్తిస్థాయిలో రూపొందిన తొలి సినిమా స్కోప్ ఈస్ట్‌మన్ కలర్ చిత్రం అల్లూరి సీతారామరాజు. అయితే అప్పుడు సినిమా స్కోప్ అంత ఈజీ కాదు. ఈ మూవీకి వీఎస్ఆర్ స్వామి ఛాయాగ్రాహకుడు. అప్పట్లో సినిమా స్కోప్ ఫార్మాట్ లో తీసేందుకు రెండే లెన్సులు ఉండేవట. కాగా సినిమా స్కోప్ ఫార్మాట్‌లో తీసే లెన్స్‌కి కెమెరా వ్యూ ఫైండర్స్ ఉండవట. దీంతో ఊహించుకుని ఫ్రేమ్ సెట్ చేసుకునేవారట. ఈ ప్రక్రియను వీఎస్ఆర్ స్వామి ముంబైలో అధ్యయనం చేసి రావడంతో అల్లూరి సీతారామరాజు ఈజీగా చేయ గలిగారు.

### అల్లూరి పాటలు అజరామరం

అల్లూరి సీతారామరాజులోని పాటలన్నీ సూపర్ హిట్. పి. ఆదినారాయణరావు ఈ సినిమాకు సంగీత దర్శకుడు. సినిమా ఆరంభంలో వచ్చే 'రగిలింది విప్లవాగ్ని...', సినిమా చివర్లో వచ్చే 'ఓ విప్లవజ్యోతి...' పాటలకు ఆరుద్ర సాహిత్యం అందించగా ఎస్పీ బాల

సుబ్రహ్మణ్యం పాడారు. 'వస్తాడు నా రాజు...' పాటను నారాయణరెడ్డి రాయగా, 'హైలెస్సా... హైలెస్సా...', 'కొండ దేవతా నిన్ను కొలిచేవమ్మా...' పాటలను కొసరాజు రాశారు.

'తెలుగు వీర లేవరా...' పాటను శ్రీశ్రీ రాశారు. ఈ పాటను ఘంటసాలతోనే పాడించాలన్నది కృష్ణ సంకల్పం. ఆ సమయానికి ఘంటసాల ఆరోగ్యం సరిగా లేదు. ఆ తర్వాత ఘంటసాల ఆరోగ్యం కాస్త కుదుటపడటంతో ఆయన ఈ పాట పాడారు. కానీ ఈ సినిమా విడుదల కాకముందే ఘంటసాల కాలం చేశారు. ఈ పాటకు వి. రామకృష్ణ గొంతు కలిపారు. ఈ పాటకుగాను జాతీయ ఉత్తమ గీత రచయిత అవార్డు శ్రీశ్రీని వరించింది. ఓ తెలుగు సినిమాలోని పాటకు జాతీయ పురస్కారం రావడం అదే తొలిసారి. అలాగే ఇదే సినిమాలోని 'వందేమాతరం అంటూ నినదించిన...', 'హ్యాపీ క్రిస్మస్...' పాట, 'అరుణాయ శరణ్యాయ...' శ్లోకం వంటివి కూడా వీనుల విందుగా ఉంటాయి.

### రికార్డులు భళా

అల్లూరి సీతారామరాజు సినిమా 19 కేంద్రాల్లో (బెంగళూరుతో కలుపుకుని) వందరోజులు, 2 కేంద్రాల్లో 25 వారాలు, హైదరాబాద్‌లోని సంగం థియేటర్లో రజతోత్సవం, అలాగే షిఫ్టింగులతో ఏడాది పాటు ఆడటం విశేషం. ఈ చిత్రం స్వర్ణోత్సవం చెన్నై లోని ఉడ్‌ల్యాండ్స్ హోటల్లో ఘనంగా జరిగాయి. స్వాతంత్ర్య సమరయోధులు ఇంటూరి వెంకటేశ్వర రావు, అనిసెట్టి సుబ్బారావు, దాశరథి, సుంకర సత్యనారాయణ, కేఎస్ గోపాలకృష్ణన్ వంటి వారిని సత్కరించారు. అల్లూరి సీతారామరాజు కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం రూ. పదివేలతో ఓ ట్రస్టు ఏర్పాటుచేస్తున్నట్లు ప్రకటించి, అందుకు సంబంధించిన పత్రాలను సీతారామరాజు సోదరుడు సత్యనారాయణరాజుకి అందించారు కృష్ణ. ఇలా ఈ సినిమాకి సంబంధించిన విశేషాలు చాలా ఉన్నాయి.

### మహారథి చేతికి స్క్రిప్ట్

త్రిపురనేని మహారథి చేతిలో డీఎల్ ఇచ్చిన స్క్రిప్ట్ పెట్టి, 'ఈ సబ్జెక్ట్ సినిమా తీయడానికి కావాల్సినంత దమ్ము ఉందా,' అడిగారు కృష్ణ సోదరుడు హనుమంతరావు. 'చాలా ఉంది,' అన్నారు మహారథి. కానీ, తనకు ఇచ్చిన స్క్రిప్ట్ ఒక్క సన్నివేశం తప్ప మహారథికి వేరే ఏదీ నచ్చలేదు. పరిశోధనలు చేసి, స్క్రిప్ట్ తయారుచేశారు. దర్శకుడిగా వి. రామచంద్రరావును తీసుకున్నారు. సినిమా స్కోప్ ఈస్ట్‌మన్ కలర్‌లో తీయాలని నిర్ణయించింది కృష్ణ సొంత నిర్మాణ సంస్థ పద్మాలయా స్టూడియోస్.

'అల్లూరి...' తర్వాత పాడి పంటలు తోనే హిట్...

అల్లూరి సీతారామరాజు చూసిన విజయా వాహిని సంస్థ అధినేతల్లో ఒకరైన దర్శక-నిర్మాత చక్రపాణి అభినందించారు. కానీ 'ఈ సినిమా తర్వాత నీ సినిమాలు ఆడటం కష్టం,' అని కూడా కృష్ణతో అన్నారు. ఆయన అన్న మాటలు నిజమయ్యాయి. అల్లూరి సీతారామరాజు తర్వాత కృష్ణ చేసిన ప్రతి చిత్రాన్నీ ఈ సినిమాతో పోల్చారు ప్రేక్షకులు. దాంతో ఆ తర్వాత కృష్ణ నటించిన పది సినిమాలకు పైగా ఆశించిన ఫలితాన్ని సాధించలేదు. చివరికి పద్మాలయా స్టూడియోస్ నిర్మించిన పాడి పంటలు (1976) విజయంతో హీరోగా కృష్ణ పూర్వ వైభవాన్ని పొందారు.

### అల్లూరి చేయనను - ఎన్టీఆర్

అల్లూరి సీతారామరాజు సినిమా మొదలుపెట్టి ఆగిపోయినా ఆ సినిమా తీయాలన్న ఎన్టీఆర్ ఆకాంక్ష అలాగే ఉండిపోయింది. కృష్ణ అల్లూరి సీతారామరాజు వచ్చిన చాలా ఏళ్లకు ఆ సినిమా తీద్దామని పరుచూరి బ్రదర్స్‌తో అన్నారు ఎన్టీఆర్. కానీ వారు వద్దని సలహా ఇచ్చి, కృష్ణ చేసిన సినిమా చూడమన్నారు. ఎన్టీఆర్ కోరిక మేరకు అల్లూరి సీతారామరాజుని ప్రత్యేకంగా చూపించారు కృష్ణ. "అద్భుతంగా తీశారు. నేను అల్లూరి సీతారామరాజు తీయను," అన్నారు ఎన్టీఆర్.

1 మే 1974న విడుదలైన ఈ సినిమా అర్ధ శతాబ్దం పూర్తి చేసుకుంది. యాదృచ్ఛికంగా ఇదే సంవత్సరం, మే 7న అల్లూరి శత వర్ధంతి కూడా. 7 మే 1924న అల్లూరి సీతారామరాజును కాల్చి చంపింది బ్రిటిష్ ప్రభుత్వం.

*సాక్షి దినపత్రిక సౌజన్యంతో*



జలపతి & శ్రీ అట్లూరి

## అటు కాన్సెప్ట్ కథలు... ఇటు పురాణ గాథలు...

# యువ హీరోల సక్సెస్ మంత్రం

ట్రెండ్ మారింది. ఒకప్పట్లా సినిమాల్లో హీరోలను చూడడం లేదు. కంటెంట్ మాత్రమే చూస్తున్నారు. నిజంగా హీరోను చూసి థియేటర్లకు వెళ్లే కల్చర్ ఉంటే బలగం సినిమా అంత పెద్ద హిట్టయ్యేదా..? రీసెంట్‌గా వచ్చిన హనుమాన్ సినిమా సంచలనం సృష్టించేదా...? ఇప్పుడంతా కాన్సెప్ట్ కథలదే రాజ్యం. మంచి కాన్సెప్ట్ పట్టు... చక్కగా ఎగ్జిక్యూట్ చేయి... హిట్ కొట్టు... ఇదే ఇప్పుడు నడుస్తోంది. దీనికి కూసింత మైథలాజికల్ టచ్ కూడా యాడ్ అవ్వడం నయా ట్రెండ్‌గా మారింది. ప్రస్తుతం ఇవే విజయానికి మెట్లు అంటున్నారు యువ హీరోలు.

### దేవుడు, పురాణం, హిందూ ధర్మం

ఇలాంటి అంశాలతో సినిమాలు తీసి విజయాలు అందుకోవచ్చనే సూత్రం కనిపెట్టారు కొందరు మేకర్స్. వారి ప్రయత్నం వల్ల కొందరు యువ హీరోలు భారీ విజయం అందుకున్నారు. హనుమాన్‌తో యువ హీరో తేజ సజ్జాకి భారీ విజయం దక్కింది. త్వరలోనే దీనికి సీక్వెల్‌గా జై హనుమాన్ కూడా రాబోతోంది. ఇది కాకుండా మిరాయి అనే మరో చిత్రం కూడా రెడీ అవుతోంది. ఇందులోనూ బౌద్ధ మతం, హిందూధర్మం, సూపర్ హీరో ఎలిమెంట్స్ కనిపిస్తున్నాయి. నిజానికి నిన్న మొన్నటివరకు ఈ కల్చర్ లేదు.

హను-మాన్ ఎలాంటి అంచనాల్లేకుండా తెరకెక్కిన చిత్రం. ఓ చిన్న సినిమాగా మొదలైంది. ఎప్పుడైతే టీజర్ దేశవ్యాప్తంగా సూపర్ హిట్టయిందో, అప్పుడు మేకర్స్‌కు అసలు విషయం అర్థమైంది. బాగా ట్రెండింగ్‌లో ఉన్న టాపిక్‌ను ఎత్తుకున్నామనే విషయం తెలుసుకున్న మేకర్స్, ఆ తర్వాత కథకు చాలా మార్పు చేర్పులు చేశారు. బడ్జెట్ కూడా పెంచారు. అలా ఓ మోస్తరు అంచనాలతో వచ్చిన హనుమాన్ సినిమా, ఆ తర్వాత సంచలనం సృష్టించింది. సంక్రాంతి బరిలో నిలిచిన ఈ మూవీ మహేష్‌బాబు, నాగార్జున, వెంకటేశ్ లాంటి స్టార్ హీరోల సినిమాల్ని సైతం తలదన్ని అతిపెద్ద సంక్రాంతి విజేతగా అవతరించింది. ఒక టైమ్‌లో ఈ సినిమా విజయాన్ని చూసి స్వయంగా మేకర్సే ఆశ్చర్యపోయారంటే, ప్రస్తుతం ఈ కాన్సెప్ట్ వెండితెరపై ఏ స్థాయిలో నడుస్తుందో అర్థం చేసుకోవచ్చు.

హనుమాన్ కంటే ముందే అలాంటి సక్సెస్‌ను చవిచూశాడు నిఖిల్. అతడు నటించిన కార్తికేయ-2 సినిమా ఊహించని విధంగా దేశవ్యాప్తంగా సంచలన విజయం సాధించింది. కృష్ణ తత్వం, దాని చుట్టూ చిన్న



ఫిక్షన్-ఫాంటసీని జోడించి తీసిన ఈ సినిమా మరో అతిపెద్ద విజయం. ఇది కూడా ఈ స్థాయి హిట్ అవుతుందని మేకర్స్ ముందుగా ఊహించలేదు. స్వయంగా కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఆహ్వానించి మరీ ఈ సినిమా యూనిట్‌కు సన్మానాలు చేశాయి. *కార్తికేయ-2* సక్సెస్‌తో నిఖిల్‌కు మేటర్ అర్థమైంది. అందుకే వెంటనే స్వయంభు అనే సినిమా స్టార్ట్ చేశాడు. పీరియాడిక్ మూవీగా ఇది కూడా కాస్త మైథలాజికల్ టచ్‌తో రాబోతోంది. పాన్ ఇండియా లెవెల్లో కచ్చితంగా మరో భారీ విజయం సాధిస్తామనే నమ్మకం నిఖిల్‌లో కనిపిస్తోంది. పనిలోపనిగా *కార్తికేయ-3* కూడా ప్రకటించాడు.

ఇలా చెప్పుకుంటూ పోతే ఆధ్యాత్మిక కోణాన్ని ఆవిష్కరించిన సినిమాలు ఈమధ్య చాలానే వచ్చాయి. ప్రభాస్ ఏకంగా ఆదిపురుష్ పేరిట మరో సారి రామాయణాన్ని కళ్లకు కట్టాడు. ఇప్పటి సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిగా వినియోగించుకొని ఈ సినిమాను తీశాడు. ఓంరౌత్ తీసిన ఈ సినిమా ఆశించిన స్థాయి లో నిలబడలేకపోయినప్పటికీ, ఓ వర్గాన్ని మాత్రం ఆకర్షించింది. ఇంకాస్త వెనక్కు వెళ్తే *అఖండ*, *కాంతార* లాంటి సినిమాలు కూడా కనిపిస్తాయి. బాలకృష్ణ నటించిన అఖండ సినిమాలో హీరోయిజం ఉన్నప్పటికీ, అంతర్లీనంగా చూపించిన భక్తిభావం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఇక కాంతార సినిమాలో దేవుడు ఉన్నాడంటూ చెప్పిన విధానం దేశవ్యాప్తంగా అందర్నీ ఆకర్షించింది.

ఈ ట్రెండ్‌ను మరింత ముందుకు తీసుకెళ్తూ చాలా సినిమాలు రాబోతున్నాయి. ప్రభాస్ హీరోగా కల్కి సినిమా తెరకెక్కుతోంది. ఇందులో సైన్స్-ఫిక్షన్‌కు కొన్ని దైవాంశాలు జోడించారు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో తరాలు మారినా, టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందినా, దైవశక్తికి మించింది లేదని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఇక రణబీర్ కపూర్, సాయిపల్లవి హీరో హీరోయిన్లుగా రామాయణ్ సినిమా ఇప్పటికే సెట్స్ పైకి వచ్చింది. ఇక చాన్నాళ్లుగా నలుగుతున్న కన్నప్ప ప్రాజెక్టు కూడా సరైన టైమ్‌లో సెట్స్ పైకి రావడాన్ని గమనించొచ్చు. దాదాపు ఏడేళ్లుగా మంచు విష్ణు దగ్గర పెండింగ్‌లో ఉన్న సినిమా ఇది. కానీ అతడికి ధైర్యం చాల్లేదు. ఎప్పుడైతే డివోషనల్ కంటెంట్ పట్ల ప్రేక్షకులు మొగ్గు చూపుతున్నారనే నమ్మకం వచ్చిందో, ఆ వెంటనే ఆఘమేఘాల మీద కన్నప్ప సినిమా మొదలైంది. ఈ ఏడాదిలోనే థియేటర్లలోకి రాబోతోంది.

## కాన్సెప్ట్ కథలతో విజయాలు

ఓవైపు ఇలా ఆధ్యాత్మిక కథలు రాజ్యమేలుతుంటే, మరోవైపు కాన్సెప్ట్ కథలు కూడా టాలీవుడ్‌లో సత్తా చాటుతున్నాయి. మంచి కాన్సెప్ట్ ఉంటే చాలు, స్టార్స్‌తో పనిలేదని నిరూపిస్తున్నాయి. *బలగం* తర్వాత ఈ ట్రెండ్ మరింత ఊపందుకుంది. ఈ సినిమాలో ఒక్క స్టార్ లేడు, ఆ మాటకొస్తే స్టార్ పవర్‌కు చాలా దూరంగా తీసిన సినిమా ఇది. ప్రియదర్శి, కావ్య కల్యాణ్ రామ్ హీరోహీరోయిన్లుగా కమెడియన్ వేణు దర్శకుడిగా మారి తీసిన ఈ సినిమా అతిపెద్ద సంచలనం. ఈ స్ఫూర్తితో ఆ తర్వాత తెలుగులో చాలా సినిమాలొచ్చాయి. ఇంకా వస్తున్నాయి కూడా. తాజాగా వచ్చిన *గామి* సినిమా కూడా అలాంటిదే. ఒకప్పుడు ఈ సినిమాను తెలుగుతెరపై కనీసం ఊహించలేం. కానీ మేకర్స్ ధైర్యం చేస్తున్నారు. *గామి* లాంటి కథల్ని

తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు. ఆమధ్య వచ్చిన మసూద సినిమా కూడా కాన్సెప్ట్ మూవీనే. ఎన్నో హారర్ సినిమాలొచ్చినప్పటికీ మసూద సినిమా నిలబడిందంటే దానికి కారణం, ఆ సినిమా కథలో కొత్తదనం.

గతేడాది ఇలాంటి కాన్సెప్ట్ కథలు చాలానే వచ్చాయి. *రైటర్ పద్మభూషణ్, మేం ఫేమస్, విమానం, మాయాపేటిక, మిస్టర్ ప్రెగ్నెంట్, మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి, మంత్ ఆఫ్ మధు, కీడా కోలా, మా ఊరి పొలిమేర 2, మంగళవారం, హాయ్ నాన్న, సుందరం మాస్టర్, చారి 111* లాంటి ఎన్నో సినిమాలు కాన్సెప్ట్ బేస్డ్ కథలతో వచ్చాయి. అంతగా సక్సెస్ కాని సినిమాలు కూడా ఈ లిస్ట్‌లో చాలానే ఉన్నాయి. కేవలం హీరోను నమ్మి తీసిన సినిమాలు కావివి. తమ కథలపై నమ్మకంతో తీసిన సినిమాలు. అందుకే ఇందులో చాలా సినిమాలు ప్రేక్షకుల్ని ఆకర్షించాయి, మరికొన్ని సినిమాలకు అవార్డులొచ్చాయి.

### ఎవర్ గ్రీన్ థ్రిల్లర్లు..

ఓవైపు మైథలాజికల్ మూవీస్, మరోవైపు కాన్సెప్ట్ సినిమాలు నడుస్తున్నప్పటికీ ఎవర్ గ్రీన్ సబ్జెక్ట్ థ్రిల్లర్. ఈ కథలకు టాలీవుడ్‌లో కొదవలేదు. ఎప్పటికప్పుడు ఈ జానర్ మెరుస్తూనే ఉంటుంది. టాలీవుడ్‌కు విజయాలు అందిస్తూనే ఉంటుంది. ఆమధ్య వచ్చిన *విరూపాక్ష, హిట్-2, మంగళవారం* సినిమాలు టాలీవుడ్ జనాల్ని ఆకర్షించాయి. బాక్సాఫీస్ సక్సెస్‌తో సంబంధం లేకుండా వీటిని ఓ వర్గం ప్రేక్షకులు ఆదరిస్తారు. విరూపాక్ష లాంటి సినిమాలైతే వంద కోట్ల క్లబ్‌లో చేరి అందర్నీ ఆశ్చర్యపరిచాయి. అందుకే అడివి శేష్ లాంటి హీరోలు థ్రిల్లర్ జానర్ల నుంచి పక్కకెళ్లరు. తమకు ఎక్కడ బలం ఉందో అక్కడే నిరూపించుకోవాలనుకుంటారు.

### ఎంటర్‌టైన్‌మెంట్‌తో సక్సెస్

నవీన్ పొలిశెట్టికి సక్సెస్ వచ్చింది *జాతిరత్నాలు* వంటి కామెడీతోనే. అంతకుముందు కూడా డిటెక్టివ్‌గా కామెడీ పండించాడు. ఆ తర్వాత అనుష్కతో మళ్లీ కామెడీ. ఇదంతా వినోదంతోనే సాధ్యమైంది. కథ ఏదైనా, సందేశం ఎలాంటిదైనా దాన్ని వినోదాత్మకంగా చెప్పాలనుకుంటారు ఇలాంటి హీరోలు. వయసుతో సంబంధం లేకుండా టాలీవుడ్ ప్రేక్షకుల్ని ఆకట్టుకునేవి ఈ టైపు కథలే. అందుకే తెలుగులో ఇలాంటి సినిమాలే ఎక్కువగా వస్తుంటాయి. వినోదానికి పెద్ద పీట వేస్తూ సినిమాల్ని తెరకెక్కిస్తుంటారు దర్శకులు. దీనికి మంచి ఉదాహరణ రీసెంట్‌గా వచ్చిన టిల్లూ స్క్వేర్. సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటించిన ఈ సినిమా ప్రేక్షకులకు పూర్తిస్థాయి వినోదాన్ని అందించింది. డీజే టిల్లూకు సీక్వెల్‌గా వచ్చిన టిల్లూ స్క్వేర్ సినిమా కళ్ల ముందే వంద కోట్ల క్లబ్‌లో చేరిందంటే, ఈ టైపు కథలకు ఉన్న ఆదరణను అర్థం చేసుకోవచ్చు.

సినిమాలో ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటే చాలు, కాన్సెప్ట్‌తో పనిలేదని భావించే దర్శకనిర్మాతలు చాలామంది ఉన్నారు పరిశ్రమలో. ఓవైపు ఇలాంటి కథలకు సక్సెస్ రేట్ తగ్గుతోందని తెలిసినా కూడా అదే తరహా ప్రయత్నాలు చేయడానికి కారణం టిల్లూ స్క్వేర్ లాంటి సినిమాలే. ఒక్కటి క్లిక్ అయినా చాలు, 10 సినిమాల ఆదాయం వచ్చి పడుతుందనే ఆశ. అందుకే ఈ కథలు ఎప్పుడూ నడుస్తుంటాయి. విజయాలు మాత్రం చాలా తక్కువగా నమోదవుతుంటాయి.

ఓవరాల్‌గా టాలీవుడ్‌లో అన్ని రకాల సినిమాలు వస్తుంటాయి. కాకపోతే సీజన్‌కు తగ్గట్టు కాస్త ఎడ్జ్ ఉన్న కథలు, అందుకు తగ్గ కాస్టింగ్ ఎంచుకున్న వాళ్లు విజయాలు అందుకుంటున్నారు. ❀



Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org

# Telugu Association of North America
# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# TANA MATRIMONY
## SPECIAL EVENT TO FIND YOUR
# SOULMATE / LIFE PARTNER

**Place : Orlando, Florida**
**Date: June 22 & 23, 2024**
**Please reserve your calendar**

**Please send Pre - Registration with details to**
**tanamatrimony_specialevent2024@tana.org**
**( Full Name, Phone Number, Email Id, and Address )**

*This event is only for Telugu bride/ groom born or brought up in USA (Age 22 and above) and their families*

Event Includes Profile Matchings,
One to One Meetings, and Special Evening with
Ballroom Dances and Programs
(Details Coming Soon...)

**For more information:**

**Niranjan Srungavarapu**
**TANA President**
**(248 342 6872)**

**Sreenivas Jarugula**
**Specal Event Coordinator**
**(TANA Ex Board of Director)**
**(407 267 7595)**

Special Event Advisors

**Dr Prasad Thotakura**
**TANA Past President**
**(817 300 4747)**

**Murali Vennam**
**TANA Board Secretary**
**(817 965 2500)**

**Sashikant Vallepalli**
**TANA Foundation Secretary**
**(917 459 2885)**

**Pre-Registration Last Date March 31st, 2024.**